ప్రజ్ఞ సంచిక కోసం

క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

**కరెంట్ అఫైర్స్ 2025 ప్రత్యేక సంచిక**

సూర్య

www.suryaa.com

# ప్రజ్ఞ



suryaapragnamagazine@gmail.com


బుధవారం 31 డిసెంబర్ 2025

పేజీలు:10

















# రౌండప్ -2025









ఏపీపీఎస్సీ,టీఎస్‌పీఎస్సీ, గ్రూప్–1, 2, జె.ఎల్ వంటి పోటీ పరీక్షలతోపాటు డీఎస్సీ, ఎస్.ఐ.ఆఫ్ పోలీస్, ఆర్.ఆర్.బి, ఎస్ఎస్‌సి, బ్యాంక్ తదితర పోటీ పరీక్షలలోనూ, ఎడ్‌సెట్, లా సెట్ వంటి ఎంట్రన్స్ పరీక్షలలో జనరల్ స్టడీస్‌లో 'కరెంట్ అఫైర్స్' అభ్యర్థి విజయావకాశాలను నిర్ణయించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. 2025 సంవత్సరం ముఖ్య సంఘటనలను పోటీ పరీక్షల దృష్ట్యా రౌండప్ 2025 పేరుతో అందిస్తున్నాము.

- అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేశారు. భారత కాలమానం ప్రకారం జనవరి 20 రాత్రి 10.30 గంటలకు ట్రంప్‌తో యూఎస్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణం చేయించారు.
- ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా ఉపసంహరించుకున్నట్లు ట్రంప్ ఆదేశాలు జారీ చేశారు.
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (ఏప్రిల్–డిసెంబర్ వరకూ) అమెరికాకు భారత్ ఎగుమతులు 5.57% పెరిగి రూ.59.93 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.
- 2008 నవంబర్ 26న జరిగిన ముంబై దాడి దోషి పాకిస్థాన్ సంతతి ఉగ్రవాది తహవూర్ రాణాను భారత్‌కు అప్పగించేందుకు అమెరికా సుప్రీంకోర్టు సమ్మతించింది.
- అమెరికా మాజీ అధ్యక్షుడు, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత జిమ్మీ కార్టర్(100) అమెరికాలో జార్జియా



రాష్ట్రంలోని ఆయన స్వస్థలం ప్లెయిన్స్ పట్టణంలో తుది శ్వాస విడిచారు. కార్టర్ 1977 నుంచి 1981 వరకు అమెరికా 39వ అధ్యక్షుడిగా పనిచేశారు.
- హ్యూమన్ మెటాప్న్యూమో వైరస్ చైనాను వణికిస్తున్నది. గత ఐదేళ్ల కిందట వచ్చిన కొవిడ్ తరహాలోనే కొత్త వైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందుతున్నది.
- క్వాంటం స్కేప్ వ్యవస్థాపకుడు, మాజీ సీఈవో జగ్దీప్‌సింగ్ ప్రపంచంలోనే అత్యధిక వేతనం పొందుతున్న వ్యక్తిగా వార్తల్లోకెక్కారు. ఆయన ఏడాది కాలానికి రూ.17,500 కోట్లు ఆర్జించారు. అనగా రోజుకు రూ.43 కోట్ల చొప్పున అందుకున్నారు.
- ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలిగా పేరుగాంచిన 116 ఏళ్ల వయసున్న జపాన్‌కు చెందిన టొమికో ఇటూకా డిసెంబరు 29న కన్నుమూశారు.
- స్విట్జర్లాండ్ బురఖా ధరించటాన్ని నిషేధించింది.
- బంగ బంధుగా పేరొందిన మాజీ ప్రధాని షేక్ హసీనా తండ్రి షేక్ ముజిబుర్ రెహ్మాన్‌కు ఉన్న జాతిపిత గౌరవ బిరుదును బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం తొలగించింది.
- బోర్డర్–గవాస్కర్(బీజీటీ) సిరీస్‌లో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భారత్‌పై ఆస్ట్రేలియా 3–1తో ఘన విజయం సాధించింది.
- తమ దేశ రాజధానిని టెహ్రాన్ నుంచి దక్షిణ తీర ప్రాంత నగరం మక్రాన్‌కు మారుస్తున్నట్టు ఇరాన్ ప్రకటించింది.
- అభిశంసనకు గురైన దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను (Yoon Suk Yeol) పోలీసులు అరెస్టు చేశారు.
- ప్రపంచంలోని అత్యంత పురాతన నాగరికతల్లో ఒకటైన సింధు లోయ నాగరికతలో అంతర్భాగమైన చారిత్రక సింధునదిలో బంగారు నిక్షేపాలు దాగి ఉన్నట్టు తెలిసింది.
- తూర్పు ఇండోనేషియాలో మౌంట్ ఇబూ అగ్నిపర్వతం బద్దలయింది.
- కెనడా ప్రధానమంత్రి పదవికి, అధికార లిబరల్ పార్టీ ఆఫ్ కెనడా అధినేత పదవికి జస్టిన్ ట్రూడో రాజీనామా చేశారు.
- గాజాలో కాల్పుల విరమణకు అంగీకారం కుదరటంతో పాలస్తీనాలోని 15 నెలల భీకర పోరాటానికి తెర పడింది. బాంబు దాడులతో శిథిలమైన వీధుల్లో శాంతి పవనాలు వీయనున్నాయి.
- భూ కుంభకోణం కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాన మంత్రి ఇమ్రాన్ ఖాన్‌కు 14 ఏళ్ల జైలు శిక్ష, ఆయన సతీమణికి ఏడేళ్ల కారాగార శిక్ష పడింది.
- వరుసగా మూడో సంవత్సరం చైనా జనాభా తగ్గింది.
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడా, మెక్సికో దిగుమతులపై 25 శాతం, చైనాపై 10 శాతం సుంకాలు విధించే దస్త్రంపై సంతకం చేశారు.
- దక్షిణార్ధగోళములో అతి పెద్ద హిందూ ఆలయం, దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో ప్రారంభమైంది.
- అత్యధిక సమయం స్పేస్‌వాకింగ్ చేసిన తొలి మహిళా వ్యోమగామిగా భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ రికార్డ్ సృష్టించారు. ఆమె 62 గంటల 6 నిమిషాలపాటు స్పేస్‌వాక్ చేశారు.
- గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరును గూగుల్ మ్యాప్స్ ఇకపై గల్ఫ్ ఆఫ్ అమెరికాగా చూపించనుంది.
- మహిళల అండర్–19 టీ20 ప్రపంచకప్‌లో భారత్ 9 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాపై విజయం సాధించింది.
- ఇండియా క్రికెట్ జట్టు ఇంగ్లండ్‌ను చివరి టీ 20లో ఓడించి ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 4–1తో కైవసం చేసుకుంది. ఈ టోర్నీలో 14 వికెట్లు పడగొట్టిన వరుణ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డు లభించింది.
- ప్రపంచవ్యాప్తంగా కార్బన ఉద్గారాల రేటు ప్రస్తుతం ఉన్నట్లుగా కొనసాగితే 2100 నాటికి సముద్ర మట్టాలు 0.5 నుంచి 1.9 మీటర్లు పెరగవచ్చని ఓ అధ్యయనంలో పేర్కొంది. ఇది ఐక్యరాజ్య సమితి ప్రస్తుత అంచనా కంటే 90 సెంటీమీటర్లు ఎక్కువ.



- వరల్డ్ గవర్నమెంట్స్ సమ్మిట్ 12వ సమావేశం దుబాయ్‌లో జరిగింది.
- గాజా, వెస్ట్ బ్యాంక్‌లలోని పాలస్తీనీయులను తాత్కాలికంగా ఈజిప్ట్, జోర్డాన్ దేశాలకు తరలించాలనే ఆలోచనను అరబ్ దేశాలు తిరస్కరించాయి.
- పెప్సికో మాజీ సీఈవో ఇంద్రనూయి సోదరి, ప్రముఖ సంగీత విద్వాంసురాలు చంద్రికా కృష్ణమూర్తి టాండన్ ప్రతిష్ఠాత్మక గ్రామీ అవార్డు గెలుచుకున్నారు. 67వ గ్రామీ అవార్డుల్లో భాగంగా "బెస్ట్ న్యూ ఏజ్, యాంబియంట్ ఆర్ చాంట్ ఆల్బమ్" విభాగంలో ఆమె ఆల్బమ్ త్రివేణికి గ్రామీ అవార్డు దక్కింది.
- బ్రెజిల్లో జరిగిన వేలంలో వియాటినా–19 అనే పేరు గల ఒంగోలు జాతికి చెందిన ఆవు 4.8 మిలియన్ డాలర్లు (సుమారు రూ.41 కోట్లు) ధర పలికి ప్రపంచంలోనే అత్యంత ఖరీదైనదిగా నిలిచింది.
- అమెరికాకు చెందిన ఫిగర్ ఏఐ అనే సంస్థ 'హెలిక్స్' పేరుతో సరికొత్త రోబోను ఆవిష్కరించింది. ఈ రోబో మనుషుల్లా ఆలోచించగలదు.
- టైమ్ మ్యాగజైన్ ఈ ఏడాది ఎంపిక చేసిన 'ఉమెన్ ఆఫ్ ది ఇయర్–2025' 13 మంది జాబితాలో భారతీయ జీవ శాస్త్రవేత్త, వన్యప్రాణి సంరక్షకురాలు పూర్ణిమా దేవి బర్మన్ ఉన్నారు. అస్సాంలో గ్రేటర్ అడ్జంటర్ అనే జాతి కొంగల సంరక్షణకు పూర్ణిమ కృషి చేశారు.
- అమెరికాలోని కాలిఫోర్నియాకు చెందిన స్టార్టప్ కంపెనీ అలెఫ్ ఏరోనాటిక్స్ ఎలాంటి రెక్కలు లేకుండానే గాల్లోకి ఎగిరే 'మోడల్ జీరో' కార్ తయారుచేసింది. ఈ కారును 110 మైళ్లు గాలిలో, 200 మైళ్లు రోడ్డుపై ప్రయాణించగలదు.
- ఎఫ్‌బీఐ డైరెక్టర్‌గా కశ్యప్ పటేల్ ప్రమాణం చేశారు.
- టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ వరల్డ్ రెప్యుటేషన్ ర్యాంకింగ్స్– 2025లో అమెరికాలోని హార్వర్డ్ యూనివర్సిటీ మొదటి ర్యాంకును నిలబెట్టుకుంది.
- అమెరికాకు చెందిన ప్రైవేట్ అంతరిక్ష పరిశోధన సంస్థ 'ఫైర్‌ఫ్లై ఏరోస్పేస్' ప్రయోగించిన 'బ్లూ ఘోస్ట్' ల్యాండర్ చంద్రుని ఉపరితలంపై విజయవంతంగా కాలుమోపింది
- అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీల మధ్య జరిగిన సమావేశం రసాభాసగా ముగిసింది. ఉక్రెయిన్‌లో ఖనిజాల వెలికితీత, రష్యాతో యుద్ధం ముగింపునకు సంబంధించి ఇద్దరు నేతలు మీడియా, పలువురు దౌత్యవేత్తల సమక్షంలో రష్యా యుద్ధం గురించి గొడవపడ్డారు.
- ఇంగ్లిష్‌ను అమెరికా అధికార భాషగా గుర్తిస్తూ ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉత్తర్వులు జారీచేశారు.
- ఎలన్ మస్క్ కంపెనీ స్పేస్‌ఎక్స్ చేపట్టిన 8వ స్టార్‌షిప్ ప్రయోగం విఫలమైంది.
- అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిల్స్‌లో గల డాల్బీ థియేటర్‌లో జరిగింది. 'అనోరా' ఐదు విభాగాల్లో (ఉత్తమ చిత్రం, ఉత్తమ నటి, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ స్క్రీన్ ప్లే, ఉత్తమ ఎడిటింగ్) పురస్కారాలను అందుకుంది.
- అమెరికాకు చెందిన ప్రైవేట్ అంతరిక్ష పరిశోధన సంస్థ 'ఫైర్‌ఫ్లై ఏరోస్పేస్' ప్రయోగించిన 'బ్లూ ఘోస్ట్' ల్యాండర్ చంద్రుని ఉపరితలంపై విజయవంతంగా కాలుమోపింది.
- గ్లోబల్ టెరరిజం ఇండెక్స్–2025 ప్రకారం, పాకిస్తాన్ ప్రపంచంలో రెండవ అతిపెద్ద తీవ్రవాద ప్రభావిత దేశంగా నిలిచింది.
- భారత ప్రధాన మంత్రి మోదీకి మారిషస్ ప్రభుత్వం ఆ దేశ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించింది. మారిషస్ పర్యటనలో మోదీ ఆదేశ అధ్యక్షుడు ధరమ్ గోకుల్‌తో భేటీ అయ్యారు. ఆయనకు కుంభమేళా పవిత్ర గంగా జలాన్ని బహుమతిగా ఇచ్చారు.
- కెనడా ప్రధాన మంత్రిగా మాజీ సెంట్రల్ బ్యాంకర్ మార్క్ కార్నీ బాధ్యతలు చేపట్టారు. ఆయన మంత్రివర్గంలో ఇద్దరు భారత సంతతి ఎంపీలు ఇండో–కెనడియన్ అనిత ఆనంద్, ఢిల్లీలో జన్మించిన కమల్ లకు స్థానం లభించింది.
- ఎర్రసముద్రంలో వాణిజ్య నౌకలే లక్ష్యంగా యెమెన్ తిరుగుబాటు దళం హౌతీలు దాడులు చేస్తుండటంతో యెమెన్ రాజధాని సనాలోని హౌతీల స్థావరాలపై యుద్ధ విమానాలు, క్షిపణులతో అమెరికా భీకర దాడి చేసింది. ఈ దాడుల్లో 24 మంది ప్రాణాలు కోల్పోయారు.
- 2026లో మార్స్ మిషన్ చేపట్టనున్నట్టు స్పేస్ ఎక్స్




వ్యవస్థాపకుడు, సీఈవో ఎలాన్ మస్క్ వెల్లడించారు.
- మయన్మార్, థాయ్‌లాండ్‌లలో సంభవించిన రెండు భారీ భూకంపాలు తీవ్ర విధ్వంసాన్ని మిగిల్చాయి భూకంప మృతులు అధికారాకంగా 2వేలకు పైనే ఉండగా, వాస్తవ మరణాల సంఖ్య పది వేల పైనే



ఉండొచ్చని అంచనా.
- ఇరాన్ అండర్‌గ్రౌండ్ మిస్సైల్ సిటీ (భూగర్భ క్షిపణి నగరం) ని ఆవిష్కరించింది
- ఆర్ఆర్ ఆక్షన్ అనే సంస్థ నిర్వహించిన తాజా వేలం పాటలో ట్విట్టర్ (పిట్ట) లోగో 35 వేల డాలర్లకు అమ్ముడైంది. 2022 అక్టోబర్‌లో ట్విటర్ను ఎలాన్ మస్క్ కొనుగోలు చేసిన తర్వాత సంస్థ పేరును ట్విటర్ నుంచి 'ఎక్స్'గా మార్చారు. అదేవిధంగా ట్విట్టర్ పిట్ట స్థానంలోకి 'X'ను చేర్చారు.
- శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్ర విభూషణ్‌ను ప్రధాని మోదీ అందుకున్నారు.
- 199 దేశాలతో రూపొందించిన, నొమడ్ క్యాపిటలిస్ట్ పాస్పోర్ట్ సూచీ–2025 ప్రకారం ప్రపంచంలో శక్తివంతమైన పాస్ పోర్టుల జాబితాలో ఐర్లాండ్ అగ్రస్థానంలో నిలిచింది.
- బ్యాంకాక్‌లో జరుగుతున్న బిమ్స్టెక్ శిఖరాగ్ర సమావేశాల్లో బంగ్లాదేశ్ చీఫ్ అడ్వైజర్ మొహమ్మద్ యూనుస్‌ను ప్రధాని మోదీ కలిశారు.
- అమెరికా పౌరసత్వానికి వీలు కల్పించే గోల్డ్ కార్డును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆవిష్కరించారు.
- దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను ఆ పదవి నుంచి తొలగిస్తూ ఆ దేశ రాజ్యాంగ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.
- ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితా 2025 లో ఎలాన్ మస్క్ 342 బిలియన్ డాలర్ల నికర విలువతో టాప్ ప్లేస్ దక్కించుకున్నారు. ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బర్గ్ రెండో స్థానంలో, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ మూడో స్థానంలో నిలిచారు.
- వాహనాల డ్రైవర్లకు ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకర దేశంగా దక్షిణాఫ్రికా వరుసగా రెండవ ఏడాది జాబితాలో మొదటి స్థానాన్ని దక్కించుకుంది
- బంగ్లాదేశ్ ఉగ్రవాద దేశంగా మారినట్లు మాజీ ప్రధాని షేక్ హసీనా ఆరోపించారు.
- ముంబై 26/11 పేలుళ్ల కేసులో ప్రధాన నిందితుడు తహవ్వుర్ హుస్సేన్ రాణాను అమెరికా ప్రభుత్వం భారత్‌కు అప్పగించింది.
- ప్రపంచవ్యాప్తంగా ప్రసూతి మరణాలపై ఐక్యరాజ్య సమితికి చెందిన ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) నివేదిక ప్రకారం, భారత్ రెండో స్థానంలో ఉంది. 2023లో భారతదేశంలో రోజుకు సగటున 700 మాతృమరణాలు జరిగాయని నివేదిక పేర్కొంది.
- భగవద్గీత మరియు నాట్యశాస్త్రం యునెస్కో ప్రపంచ జ్ఞాపకాల రిజిస్టర్‌లో చేర్చబడ్డాయి.
- పాకిస్థాన్‌తో సింధూజలాల ఒప్పందాన్ని రద్దు చేస్తున్నట్టు ప్రకటించిన భారత్ చీనాబ్ నదిపై ఉన్న బాగ్లిహార్ ఆనకట్ట నుంచి నీటి సరఫరాను నిలిపివేసింది.
- ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలిగా పేరొందిన సిస్టర్ ఇనా కనబారో లుకాస్ కన్నుమూశారు.
- పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు మే3న వాటికన్ సిటీలో ముగిశాయి.
- సుమారు 450 కిలోమీటర్ల దూరం ప్రయాణించే అబ్దలి క్షిపణిని పాకిస్థాన్ పరీక్షించింది.
- కెనడాలో జరిగిన ఫెడరల్ ఎన్నికల్లో 22 మంది పంజాబీలు ఎంపీలుగా ఘన విజయం సాధించారు.
- కెనడా సార్వత్రిక ఎన్నికల్లో మార్క్ కార్నీ నేతృత్వంలోని లిబరల్ పార్టీ విజయం సాధించింది.

- పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది.
- ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాక్, పీవోకేలోని 9 ఉగ్ర శిబిరాలను భారత్ ధ్వంసం చేసింది.
- షేక్ హసీనా అవామీ లీగ్ ను యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక బంగ్లాదేశ్ ప్రభుత్వం నిషేధించింది. ఇప్పటికే హసీనా భారత్‌లో తలదాచుకుంటున్నారు
- అమెరికా చేసిన మధ్యవర్తిత్వం వల్లే భారత్, పాకిస్థాన్ తక్షణమే కాల్పుల విరమణ అమలుకు అంగీకరించాయని, ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.
- నూతన పోప్‌గా 69 ఏళ్ల రాబర్ట్ ప్రివోస్ట్ (పోప్ లియో-14) ఎన్నికయ్యారు. చరిత్రలో తొలిసారిగా ఓ అమెరికన్ పోప్‌గా ఎన్నికయ్యారు.
- సింగపూర్‌లో జరిగిన ఎన్నికల్లో ప్రధాని లారెన్స్ వాంగ్ నేతృత్వంలోని పీపుల్స్ యాక్షన్ పార్టీ (పీఏపీ) ఘన విజయం సాధించింది. ఈ పార్టీ 97 స్థానాల్లో 87 స్థానాలు గెలుచుకొంది.
- సీమాంతర ఉగ్రవాదానికి ఐఎంఎఫ్ నిధులు వాడతారన్న భారత్ తీవ్ర అభ్యంతరాల మధ్య పాక్‌కు 100 కోట్ల డాలర్ల రుణం లభించింది.
- సౌదీ అరేబియాలో ప్రపంచంలోనే మొట్టమొదటి కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత డాక్టర్ క్లినిక్ ప్రారంభమైంది. చైనాలోని మెడికల్ టెక్నాలజీ సంస్థ సైనీ ఏఐ, సౌదీ ఆరోగ్య సంస్థ అల్మూసా హెల్త్ గ్రూప్ కలిసి ఈ ప్రయోగాత్మక కార్యక్రమాన్ని ప్రారంభించాయి. డాక్టర్ హువా అనే ఏఐ ఆధారిత డాక్టర్ ఇక్కడ సేవలు అందిస్తుంది.
- అఫ్గానిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం చదరంగంపై దేశవ్యాప్తంగా నిషేధం విధించింది
- చైనా గూఢచారి నౌక డా యాంగ్ యి హావో భారత జలాల్లో సంచరించింది.
- పాకిస్థాన్ సైన్యాధ్యక్షుడు జనరల్ ఆసిమ్ మునీర్‌కి ఫీల్డ్ మార్షల్‌గా పదోన్నతి కల్పించింది.
- మార్స్-జుపిటర్ గ్రహాల మధ్య ఘనీభవించిన మహాసముద్రం ఉందని నాసా అధ్యయనంలో తేలింది.
- హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో విదేశీ విద్యార్థుల ప్రవేశాలకు అనుమతి రద్దు చేస్తూ ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఫెడరల్ కోర్టు రద్దుచేసింది.
- జపాన్‌లో బియ్యం సంక్షోభం నెలకొంది. ఫలితంగా వ్యవసాయ శాఖ మంత్రి రాజీనామా చేశారు.
- రొమేనియా కొత్త దేశాధ్యక్షుడిగా నికోసర్ డాన్ ఎన్నికయ్యారు.
- ఇండోనేషియాలోని లెవోటోబిలకి అగ్నిపర్వతం మరోసారి బద్దలైంది.
- అమెరికాపై అంతరిక్షం నుంచి దాడి చేసినా అడ్డుకోగల పటిష్ఠమైన గోల్డెన్ డోమ్ క్షిపణి రక్షణ వ్యవస్థను రూపొందిస్తున్నట్లు అధ్యక్షుడు ట్రంప్ తెలిపారు.
- చైనాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ షియోమీ వైయూ7 మాడల్ సింగిల్ చార్జింగ్‌తో గరిష్ఠంగా 835 కిలోమీటర్లు ప్రయాణించనున్నది.
- అమెరికాలో టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ నూతన రాజకీయ పార్టీ 'ది అమెరికా పార్టీ'ని ఏర్పాటుచేశారు.
- మైక్రోసాఫ్ట్ పాకిస్థాన్‌లో తన కార్యకలాపాలను నిలిపివేయాలని నిర్ణయించింది.
- వివాదాస్పద ఫోన్ సంభాషణతో థాయిల్యాండ్ ప్రధాని పెటంగటార్న్ షినవత్రా పై ఆ దేశ రాజ్యాంగ కోర్టు సస్పెన్షన్ విధించింది. థాయ్‌ల్యాండ్ డిప్యూటీ ప్రధాని సూరియా జంగ్‌రంగ్‌రియాంగ్‌కిట్ ఒక్కరోజు కోసం దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు.
- దేశంలోని మౌలిక సదుపాయాలను సైబర్ దాడుల నుంచి కాపాడుకోవడం కోసం సైబర్ డోమ్‌ను నిర్మించాలని జర్మనీ ప్రతిపాదించింది.
- నాసా క్యూరియాసిటీ రోవర్ తాజా ప్రయోగంలో మార్స్‌పై భూగర్భంలో నీరు చాలాకాలం పాటు క్రియాశీలంగా ఉన్నట్లు ఆధారాలు లభించాయి.
- బౌద్ధ సంప్రదాయం ప్రకారమే కొత్త దలైలామా ఎంపిక జరుగుతుందని చైనా పాత్ర ఉండదని టిబెట్ ఆధ్యాత్మిక గురువు 14వ దలైలామా టెంజిన్ గ్యాస్టో తెలిపారు.
- ఎలాన్ మస్క్‌కు చెందిన సామాజిక మాధ్యమం ఎక్స్ సీఈవో లిండా యాకారినో తన పదవికి రాజీనామా చేశారు.




- ఎలాన్ మస్క్ కంపెనీ ఎక్స్ఏఐ అభివృద్ధి చేసిన ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్'ను నిషేధించాలని టర్కిష్ కోర్టు ఆదేశించింది.
- 'ఎడారి ఓడ' ఒంటె కన్నీళ్లకు పాము విషాన్ని హరించే శక్తి ఉన్నట్లు దుబాయ్‌లోని సెంట్రల్ వెటర్నరీ రీసెర్చ్ ల్యాబొరేటరీ నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది.
- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వెళ్లిన శుభాంశు శుక్లా బృందం సురక్షితంగా భూమిపైకి దిగింది. అమెరికాలో కాలిఫోర్నియా సముద్ర తీరంలో యాక్సియం 4 ల్యాండింగ్ సురక్షితంగా ల్యాండ్ అయింది.
- జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులను ఊచకోత కోసిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ను అమెరికా ఉగ్రసంస్థగా ప్రకటించింది.
- ఉక్రెయిన్ నూతన ప్రధాన మంత్రి గా యూలియా స్వైరైదెకో (Yuliia Svyrydenko) నియమితులయ్యారు.

# అంతర్జాతీయం

## రౌండప్ 2025

- బన్హామ్స్ సంస్థ లండన్‌లో నిర్వహించిన వేలంలో గాంధీ అరుదైన ఆయిల్ పెయింటింగ్ రూ.1.76 కోట్లకు అమ్ముడుపోయింది. చిత్రకారిణి క్లేర్ లిగ్టన్ దీనిని గీశారు.
- ఎన్నికల్లో ఓటేసేందుకు కనీస వయోపరిమితి 16 ఏళ్లకు తగ్గించాలని బ్రిటన్ నిర్ణయించింది
- భారత్-బ్రిటన్ మధ్య చారిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కుదిరింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బ్రిటన్ పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రధాని కీర్ స్టార్మర్‌తో లండన్‌లో జరిపిన చర్చల నేపథ్యంలో ఈ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చోటుచేసుకున్నది. ఈ ఒప్పందంపై కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్, బ్రిటన్ వ్యాపార-వాణిజ్య శాఖ మంత్రి జోనాథన్ రెనాల్డ్స్ సంతకాలు చేశారు. యూరోపియన్ యూని యన్ (ఈయూ) నుంచి వైదొలగిన తర్వాత ఏ దేశం తోనైనా బ్రిటన్ చేసుకున్న ఒప్పందాల్లో ఇదే అతి పెద్దది.
- యుద్ధంతో తల్లడిల్లుతున్న గాజాలో ఆకలితో 100 మందికి పైగా ప్రజలు వీరిలో అధికంగా పిల్లలు మరణించినట్లు ఐక్యరాజ్యసమితికి చెందిన రిలీఫ్ అండ్ వర్క్స్ ఏజెన్సీ(యూఎన్ ఆర్‌డబ్ల్యూ) తెలిపింది.
- మాల్దీవుల స్వాతంత్ర్య వేడుకల్లో భారత్ ప్రధాని మోదీ పాల్గొన్నారు.
- అమెరికాలో కొత్తగా 8 ఇండియా కాన్సులర్ అప్లికేషన్ సెంటర్ల(ఐసీఏసీ)ను భారత్ తెరిచింది. డాలస్, బోస్టన్, కొలంబస్, డెట్రాయిట్, ఎడిసన్, ఒర్లాండో, రాలీ, శాన్‌జోసలలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలను అమెరికాలోని భారత రాయబారి వినయ్ క్వాట్రా వర్చువల్‌గా ప్రారంభించారు.
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంపై 25 శాతం సుంకాన్ని ప్రకటించారు. ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు.
- పదహారేళ్లలోపు పిల్లలు యూట్యూబ్ వినియోగించడంపై ఆస్ట్రేలియా ప్రభుత్వం నిషేధం విధించింది.
- ఫిడే ఉమెన్స్ చెస్ వరల్డ్ కప్ విజేతగా నిలిచి, ప్రతిష్టాత్మక గ్రాండ్ మాస్టర్ టైటిల్ సాధించిన తొలి భారతీయురాలగా దివ్య దేశ్‌ముఖ్ నిలిచారు.
- చైనాలోని బీజింగ్‌లో ప్రపంచంలో మొదటి రోబో మాల్ ప్రారంభమైంది.
- ఇతర దేశాలతో వాణిజ్య యుద్ధాన్ని ప్రారంభించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వీయ విధ్వంసానికి పాల్పడుతున్నారని అమెరికన్ ఆర్థికవేత్త, జాన్ హాప్‌కిన్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ స్టేవ్ హాంకె తెలిపారు.
- చంద్రుడిని రెండుసార్లు చుట్టిన ఆస్ట్రోనాట్ జిమ్ లోవెల్ కన్నుమూశారు.
- బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా పాలస్తీనా దేశాన్ని అధికారికంగా గుర్తించాయి.
- హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతున్నట్టు ట్రంప్ సర్కారు ప్రకటించింది.(ఇప్పుడు 2,000-5,000 డాలర్ల మధ్యే ఉన్నది.)
- టెలికం దిగ్గజ కంపెనీ టీ-మొబైల్ భారత సంతతికి చెందిన 55 ఏళ్ల శ్రీనివాస్ శ్రీనీ గోపాలన్ ను సీఈవోగా నియమించింది.
- చైనాలోని గిజ్‌హౌ ప్రావిన్స్‌లో ఒక నది, లోయపైన 625 మీటర్ల (2,051 అడుగులు) ఎత్తులో హుయజియాంగ్ కెన్యాన్ వంతెనను ప్రారంభించారు. ఇది ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన వంతెన.
- చంద్రుడు ప్రతి సంవత్సరం 3.8 సెంటీమీటర్లు భూమి నుంచి దూరంగా జరుగుతున్నాడు. చంద్రుడిపై భూగురుత్వాకర్షణ శక్తిలో సంభవిస్తున్న మార్పులే ఇందుకు కారణం.
- పాల దిగుబడిని పెంచేందుకు రష్యా సంస్థ 'నీరీ' ఆవు మెదడులో న్యూరో ఇంప్లాంట్లను అమర్చింది.
- ఆసియాకప్ క్రికెట్ ఫైనల్లో భారత్, పాకిస్తాన్ ను ఓడించింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా తిలక్‌వర్మ, మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌గా అభిషేక్‌శర్మ ఎంపికయ్యారు.
- ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది.
- మడగాస్కర్‌లో యువత పెద్ద ఎత్తున వీధుల్లోకి వచ్చి, ప్రెసిడెంట్ ఆండ్రీ రజోలినాకు వ్యతిరేకంగా ఉద్యమించారు.
- గాజాలో శాంతిని నెలకొల్పడం కోసం ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు తన దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఆనర్' ను ఇజ్రాయెల్ ప్రకటించింది.
- జపాన్ మాజీ ప్రధాని తొమిచి మురయమ కన్నుమూశారు. ఆయన వయసు 101 ఏళ్లు.
- ఐక్యరాజ్యసమితి మావన హక్కుల మండలి (యూఎన్‌హెచ్‌ఆర్‌సీ)కి ఏడో సారి భారత్ ఎన్నికైంది. 2026 నుంచి 2028 వరకు ఈసమితిలో భారత్‌కు సభ్యత్వం ఉంటుంది.
- ఎడ్మండ్ హిల్లరీ, టెంజింగ్ నార్గేతో కలిసి ఎవరెస్ట్ శిఖరాన్ని ఎక్కిన నేపాలీ పర్వతారోహకుడు కంచ షెర్పా కన్నుమూశారు.
- థాయ్‌లాండ్‌లో జరిగిన అందాల పోటీలలో ఫాతిమా బాష్ (మెక్సికో) మిస్ యూనివర్స్ కిరీటం కైవసం చేసుకుంది.




ప్రియ పాఠకులకు..నూతన సంవత్సర శుభాకాంక్షలు...

కోటి ఆశలతో, కొంగొత్త లక్ష్యాలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకబోతున్నాం..! నూతన సంవత్సరం సందర్భంగా మనం కొన్ని లక్ష్యాలను నిర్దేశించుకుంటాం.. నిరుద్యోగులు ఉద్యోగం సాధించాలని, విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని..ఇలాగ ప్రతి వ్యక్తి లక్ష్యాలను నిర్దేశించుకుంటాడు. తెలుగు రాష్ట్రాలలో ఉద్యోగ నోటిఫికేషన్లతో జాబ్ కేలండర్లు సిద్ధమౌతున్నాయి.. మరి ఈ సంవత్సరం మీ లక్ష్యం ఏమిటి..? లక్ష్యసాధనకు ఎలా కృషి చేస్తున్నారు..? నేటి పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే దృఢ సంకల్పం, కృషి, పట్టుదల, నిరంతర సాధనతో పాటు సరైన గైడెన్స్ ఉండాలి. విద్యార్థులు, ఉద్యోగార్థులకు సరైన మార్గదర్శకత్వం కోసం 'సూర్య' దినపత్రిక అందిస్తోన్న ఉచిత అనుబంధం 'ప్రజ్ఞ' పోటీ పరీక్షలకు నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్ అందించటమే కాక నమూనా ప్రశ్నాపత్రాలతో ఎప్పటికప్పుడు తమ స్థాయిని తెలుసుకుని, ప్రిపరేషన్ మెరుగు పరుచుకొనేలా తోడ్పడుతోంది. మీ 'ప్రజ్ఞ' పాఠవాలకు పదునుపెట్టి మీ విజయ సాధనలో వెన్నుదన్నుగా ఉండేలా'ప్రజ్ఞ'ను తీర్చిదిద్దుతున్నాం. 'ప్రజ్ఞ'అండతో కార్యసాధకులై ఉన్నతోద్యోగాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.

నూకారపు సూర్యప్రకాశరావు చైర్మన్

# అంతర్జాతీయం రౌండప్ 2025

- అమెరికా కుబేరుడు ఎలాన్ మస్క్ కృత్రిమ మేథ ఆధారిత ఎన్‌సైక్లోపీడియా, వికిపీడియాకు పోటీగా గ్రోకీపీడియా ప్రారంభించారు.
- డిజిటల్ చెల్లింపులపై పూర్తిగా ఆధారపడుతూ ప్రపంచంలో మొట్టమొదటి నగదు రహిత దేశంగా అధికారికంగా గుర్తింపు పొందిన దేశం స్వీడన్
- అమెరికా డైవర్సిటీ వీసా(డీవీ) లాటరీ నుంచి భారతీయులను 2028 వరకు మినహాయించారు.
- మడగాస్కర్ నూతన అధ్యక్షుడిగా కర్నల్ మైఖేల్ రాండ్రియానిరినా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.
- ఆర్చరీ ప్రపంచకప్ ఫైనల్‌లో జ్యోతి సురేఖ మహిళల కాంపౌండ్ విభాగంలో కాంస్య పతకం గెలిచింది.
- పాకిస్థాన్ ఫీల్డ్ మార్షల్ అసీం మునీర్‌ను దేశ రక్షణ దళాల తొలి అధిపతి (సీడీఎఫ్)గా నియమించారు.
- యాపిల్ కంపెనీ కృత్రిమ మేధ(ఏఐ) విభాగానికి నూతన వైస్ ప్రెసిడెంట్‌గా భారత్‌కు చెందిన అమర్ సుబ్రమణ్య నియమితులయ్యారు.
- బల్గేరియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా యువత ఆందోళనబాట పట్టింది.
- జనాభా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న చైనా జననాల రేటు పెంచేందుకు దేశంలో కొత్తగా 'కండోమ్ ట్యాక్స్'ను విధించాలని నిర్ణయించింది.
- ఆక్స్‌ఫర్డ్ వర్డ్ ఆఫ్ ది ఇయర్-2025గా 'రేజ్ బైట్' అనే పదం ఎంపికైంది.



- ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తనపై ఉన్న అవినీతి కేసుల్లో ఆ దేశ అధ్యక్షుడి నుంచి క్షమాభిక్ష కోరారు.
- దిత్వా తుఫాన్ కారణంగా భారీగా ఆస్తి, ప్రాణ నష్టం కలిగిన శ్రీలంకకు భారత ప్రభుత్వం ఆపరేషన్ సాగర్ బంధు'తో సాయం చేస్తోంది.
- జాతీయ, ప్రజా భద్రతను సాకుగా చూపుతూ ఏడు దేశాలపై నిషేధం, మరో 15 దేశాలపై ప్రవేశ ఆంక్షలను అమెరిక (ట్రావెల్ బ్యాన్) విధించింది. తాజా నిర్ణయంతో అమెరికాలో ప్రవేశానికి నిషేధం ఉన్న దేశాల సంఖ్య 39కి పెరిగింది.
- I am Giorgia - MyRoots, MyPrinciples ఇటలీ ప్రధాన మంత్రి జార్జియా మెలోనీ ఆత్మకథ దీనికి భారత ప్రధాని నరేంద్రమోడి ముందుమాట రాసారు.
- తైమూర్ లెస్టె (తూర్పు తైమూర్) ఆసియాలో 11వ సభ్యదేశంగా చేరింది.
- టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ 60,000 కోట్ల డాలర్లకు (రూ.54 లక్షల కోట్లు) మించిన ఆస్తితో ప్రపంచంలోనే ఏకైక అత్యంత సంపన్నుడిగా చరిత్ర సృష్టించారు. 25,330 కోట్ల డాలర్ల నికర ఆస్తితో ఫోర్బ్స్ జాబితాలో గూగుల్ సహ వ్యవస్థాపకుడు లారీ పేజ్ రెండవ స్థానంలో ఉన్నారు.
- ఆస్ట్రేలియాలో యూదుల హనుక్కా ఉత్సవంపై ఉగ్ర దాడి జరిగింది.
- బంగ్లాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఢాకా లోని భారత వీసా కేంద్రాన్ని మూసివేశారు.
- టైమ్ మ్యాగజైన్ 'ఆర్కిటెక్ట్స్ ఆఫ్ ఏఐ'ని 2025 సంవత్సరానికి పర్సన్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపిక చేసింది. ఆలోచనతో కూడిన యంత్రాల యుగాన్ని అందించి, మానవాళిని ఆశ్చర్యపరిచినందుకు ఏఐ టెక్నాలజీ సృష్టికర్తలను 'పర్సన్ ఆఫ్ ది ఇయర్'గా టైమ్ మ్యాగజైన్ పేర్కొన్నది.
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ **ట్రంప్ గోల్డ్ కార్డును** అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్డు ఖరీదు 10 లక్షలడాలర్లు (దాదాపు రూ.8.97 కోట్లు).
- పాకిస్థాన్లో ప్రత్యేక సింధూ దేశ్ ఉద్యమం ఉధృతంగా మారుతున్నది.
- దీపావళిని స్టేట్ హాలిడేగా ప్రకటించిన 3వ అమెరికా రాష్ట్రంగా కాలిఫోర్నియా నిలిచింది. (మొదటి రెండు పెన్సిల్వేనియా, కనెక్టివిటి)
- అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఎఇఎ) 181వ సభ్య దేశంగా చేరిన దేశం మాల్దీవులు.
- చైనా లోని వాణిజ్య నగరం షాంఘై లో అధునాతన కాన్సులేట్ భవనాన్ని భారత్ ప్రారంభించింది.
- ఖలిస్థానీ నాయకుడు హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో ఏ విదేశీ ప్రభుత్వ హస్తం ఉన్నట్టు ఆధారాలేవీ లభించలేదని కెనడా ప్రభుత్వం నిర్వహించిన ఓ విచారణ కమిటీ తేల్చింది. 2023 జూన్ 18న బ్రిటిష్ కొలంబియాలోని గురుద్వార వెలుపల నిజ్జర్ హత్యకు గురయ్యాడు. దీని వెనుక భారత హస్తం ఉందని కెనడా గతంలో ఆరోపించింది.
- కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో చైనా కంపెనీ డీప్‌సీక్ అభివృద్ధి చేసిన ఏఐ టూల్ 'డీప్‌సీక్ ఆర్1' పెను సంచలనాలను సృష్టిస్తున్నది. ఓపెన్ ఏఐకు చెందిన చాట్‌జీపీటీ, గూగుల్‌కు చెందిన జెమినీ, మైక్రోసాఫ్ట్ అభివృద్ధి చేసిన అజురా, కోపైలట్‌ను అధిగ మించి 'డీప్‌సీక్' కొత్త రికార్డులు సృష్టిస్తున్నది. డీప్‌సీక్ మోడల్‌కు శిక్షణ ఇచ్చేందుకు తక్కువ సామర్థ్యం కలిగిన ఎన్విడియా హెచ్ 800 చిప్‌లను వాడారు. దీంతో యాప్ తయారీ, సేవల వ్యయం భారీగా తగ్గిపోయింది. మిగతా చాట్‌బాట్‌లు యూజర్ల నుంచి సబ్‌స్క్రిప్షన్ల పేరిట కొంత రుసు ము వసూలు చేస్తుండగా 'డీప్‌సీక్' యాప్ ఫ్రీగా అందుబాటులోకి వచ్చింది. యాపిల్ యాప్ స్టోర్ నుంచి అతి తక్కువ కాలంలో అత్యధిక డౌన్‌లోడ్‌లు సాధిం చిన యాప్‌గా 'డీప్‌సీక్' నిలిచింది. చైనాకు చెందిన ఐటీ ఇంజినీర్ లియాంగ్ వెన్‌ఫెంగ్ 'డీప్‌సీక్' సంస్థ వ్యవస్థాపకుడు.

## నోబెల్ ప్రైజ్ విజేతలు - 2025

| కేటగిరీ | విజేతలు | ఎందుకు ప్రకటించారు |
|---|---|---|
| మెడిసిన్ | మేరీ ఇ. బ్రుంకో , ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమోన్ సకాగుచి | 'పెరిఫెరల్ ఇమ్యూన్ టాలరెన్స్'పరిశోధన |
| భౌతికశాస్త్రం | జాన్ క్లార్క్ , మిచెల్ హెచ్. డెవోరెట్ , జాన్ ఎం. మార్టినిస్ | "ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో మాక్రోస్కోపిక్ క్వాంటం మెకానికల్ టన్నెలింగ్ మరియు శక్తి పరిమాణీకరణ యొక్క ఆవిష్కరణకు" |
| రసాయన శాస్త్రం | సుసుము కిటాగవా, రిచర్డ్ రాబ్సన్, ఒమర్ ఎమ్ యాఘీ | మెటల్-ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్ అభివృద్ధి |
| సాహిత్యం | లాస్లో క్రాస్నాహెూర్కై | అపోకలిప్టిక్ భయాలమధ్య కళ శక్తిని చాటిన రచనలు |
| శాంతి | మరియా కొరీనా మచాడో | వెనిజులలో నియంతృత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించినందుకు |
| ఆర్థిక శాస్త్రం | జోయల్ మోకిర్, ఫిలిప్ అఘి యాన్, పీటర్ హెూవిట్ | ఆర్థిక ప్రగతి సిద్ధాంత వివరణ |

- మానవత్వానికి వ్యతిరేకంగా క్రూర నేరాలకు పాల్పడ్డారనే కారణంతో బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు మరణశిక్ష విధిస్తున్నట్లు ఆ దేశ ప్రత్యేక ట్రిబ్యునల్ ప్రకటించింది.
- అత్యధిక కాలం అమెరికాలో కొనసాగిన ప్రభుత్వ షట్‌డౌన్ ముగిసింది.
- నేపాల్‌లో ప్రభుత్వం పగటిపూట కర్ఫ్యూను తిరిగి విధించడాన్ని నిరసిస్తూ బారా జిల్లాలో వందలాది యువత ఆందోళనలు చేపట్టారు.
- కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ పాలస్తీనాపై ఇజ్రాయెల్ దళాలు మరోసారి దాడులకు పాల్పడ్డాయి.
- అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా అంగారకుడి ఉపరితలంపై మిస్టీరియస్ రాయిని గుర్తించింది. మార్స్ సహజ, భౌగోళిక నిర్మాణంతో పూర్తిగా భిన్నంగా కనిపిస్తున్న 80 సెంటీమీటర్ల పొడవున్న ఈ రాయికి 'ఫిప్సాక్స్‌లా' అని నామకరణం చేశారు.
- ఆస్ట్రియన్ చిత్రకారుడు గుస్తావ్ క్లిమ్ట్ గీసిన ఎలిజబెత్ లెడెరర్ పెయింటింగ్‌కు వేలంలో రూ.2,091 కోట్లు ధర పలికింది.
- 92 ఏళ్ళ పాల్ బియా ఇటీవల కామెరూన్ దేశానికి వరుసగా ఎనిమిదవసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.
- బ్రెజిల్‌లోని బెలెం నగరంలో జరుగుతున్న కాప్ 30 సమావేశంలో విడుదల చేసిన 'వాతావరణ మార్పు పనితీరు సూచిక-2026'లో భారత్ 13 స్థానాలు కిందికి దిగజారి 23వ స్థానం పొందింది.
- కృత్రిమ మేథ (ఏఐ) చెప్పేదంతా గుడ్డిగా నమ్మొద్దని గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ యూజర్లను హెచ్చరించారు.
- బెర్లిన్‌లో జరిగిన ప్రపంచ ఆరోగ్య సదస్సు 2025లో ప్రసంగించిన తొలి భారతీయ నటి కృతిసనన్ (యుఎన్‌ఓ పాపులేషన్ ఫండ్ ఇండియాకి లింగ సమానత్వ రాయబారి)
- మైఖెల్ రణ్‌ద్రియా నిరినా మడగాస్కర్ కొత్త అధ్యక్షుడుగా ఇటీవల బాధ్యతలు స్వీకరించారు.
- నోబెల్ బహుమతి గ్రహీత దలైలామా గ్రామీ అవార్డులకు నామినేట్ అయ్యారు.
- ఢిల్లీ ఎర్రకోటకు సమీపంలో జరిగిన పేలుడును ఉగ్రవాద దాడిగా అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో పేర్కొన్నారు.
- అమెరికాకు చెందిన హవాయి ద్వీపం లో అత్యంత క్రియాశీల అగ్నిపర్వతాల్లో ఒకటైన కిలవేయ మరోసారి విస్ఫోటనం చెంది లావా వెయ్యి అడుగుల ఎత్తు వరకు ఎగసిపడుతోంది.
- ఇటీవల పదవీ విరమణ చేసిన ఆసియాలో మొదటి మహిళా లోకో పైలెట్ సురేఖ యాదవ్ (1989లో లోకో పైలెట్‌గా చేసారు. 2023లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ నడిపారు)
- కొలంబో సెక్యూరిటీ కాన్‌క్లేవ్‌లో ఇటీవల కొత్తగా 5దేశంగా బంగ్లాదేశ్ చేరింది. (దీనిలో భారత్, శ్రీలంక, మాల్దీవ్స్, మారిషస్‌లు ఉన్నాయి)
- ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ టిబి నివేదిక ప్రకారం, గత దశాబ్దంలో భారతదేశంలో క్షయ వ్యాధి తగ్గింపు స్థాయి 21%.
- థాయ్‌లాండ్‌లో జరిగిన మిస్ యూనివర్స్ 2025లో షాలిమా భాష్ (మెక్సికో) విజేతగా నిలిచారు.
- ప్రపంచంలోనే మొట్టమొదటి తేలియాడే కృత్రిమ



ద్వీపాన్ని అణు పేలుళ్ళను తట్టుకునేలా రూపొందించింది ఏ దేశం చైనా
- యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ & క్రైమ్ మరియు యుఎన్ ఉమెన్ సంయుక్తంగా విడుదల చేసిన రిపోర్టు 2025 స్త్రీ హత్య రిపోర్టు ప్రకారం 2024లో 83000 మహిళలు, బాలికలు హత్య చేయబడ్డారు
- భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబెద్కర్ విగ్రహాన్ని నవంబరు 26న పారిస్‌లోని యునెస్కో ప్రధాన కార్యాలయంలో ఆవిష్కరించారు.
- భారత్-నేపాల్ దేశాల మధ్య వివాదాస్పదంగా ఉన్న కాలాపానీ, లిపులేఖ్, లింపి యాధురా ప్రాంతాలతో కూడిన మ్యాప్‌తో నేపాల్ బ్యాంక్ కొత్త రూ.100 నోట్లను విడుదల చేసింది.
- ఇటీవల ఇండోనేషియా పోలియో రహిత దేశంగా ప్రపంచ ఆరోగ్య సంస్థచే ప్రకటించబడింది.
- నవంబరు 2025లో యునిసెఫ్ ఇండియా సెలబ్రిటి అడ్వకేటుగా కీర్తి సురేష్ నియమితులయ్యారు.
- చైనాకు చెందిన నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ డిఫెన్స్ టెక్నాలజీ పరిశోధకులు అత్యంత వేగవంతమైన సూపర్ కండక్టింగ్ ఎలక్ట్రిక్ మాగ్లెవ్ రైలును అభివృద్ధి చేశారు. ఒక టన్ను బరువున్న టెస్ట్ వాహనాన్ని కేవలం 2 సెకన్లలోనే గంటకు 700 కిలోమీటర్ల వేగంతో పరుగులు పెట్టించారు.
- థాయ్లాండ్, కంబోడియా దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది.
- అంతర్జాతీయ క్రికెట్లో (మూడు ఫార్మాట్లలో కలిపి) పదివేల పరుగులు పూర్తిచేసిన నాలుగో క్రికెటర్ (భారత్ నుంచి రెండో ప్లేయర్)గా స్మృతి మంధాన రికార్డుల కెక్కింది. మహిళా క్రికెట్లో ఈ ఘనతను అందుకున్నవారిలో మిథాలీ రాజ్ (314 ఇన్నింగ్స్లో 10,868), న్యూజిలాండ్ బ్యాటర్ సుజీ బేట్స్ (343 ఇన్నింగ్స్లో 10,652), ఇంగ్లండుకు చెందిన చార్లెస్ ఎడ్వర్డ్స్ (316 ఇన్నింగ్స్లో 10,273) మంధాన కంటే ముందున్నారు.
- భూటాన్ స్పిన్నర్ సోనమ్ యేషే అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లో 8 వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డు క్రియేట్ చేశాడు.
- బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ (బీఎన్‌పీ) చైర్‌పర్సన్ ఖలీదా జియా (80) కన్నుమూశారు.

# జాతీయం రౌండప్ 2025



- భారత అంతరిక్ష పరిశోధక సంస్థ(ఇస్రో) చేపట్టిన అత్యంత ప్రతిష్ఠాత్మక స్పేడెక్స్(స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్) లో మొదటి దశ విజయవంతమైంది.
- తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ చెన్నైలో సింధూ నాగరికత శతాబ్ది ఉత్సవాల సదస్సును ప్రారంభించారు. సింధూ నాగరికత, తమిళనాడు మధ్య చాలా సంబంధాలున్నాయని స్టాలిన్ తెలిపారు. ఇండస్ వ్యాలీ స్క్రిప్ట్‌లను డీకోడ్ చేసి సరిగా అర్థం చేసుకునే వారికి ఒక మిలియన్ అమెరికా డాలర్లు (సుమారు రూ. 8.5 కోట్లు) ఇస్తామని అన్నారు.
- రీలోకేటబుల్ రోబోటిక్ మానిప్యులేటర్-టెక్నాలజీ డెమాన్‌స్ట్రేటర్ (RRM-TD)ను ఇస్రో విజయవంతంగా పరీక్షించింది. దీంతో ఇస్రో అంతరిక్షంలోకి పంపిన మొదటి రోబోటిక్ చెయ్యి విజయవంతమైంది.
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) గత నెల



30న ప్రయోగించిన పీఎస్4-ఆర్బిటాల్ ఎక్స్‌పెరిమెంట్ మాడ్యూల్ (పీఓఈఎం)లో బొబ్బర గింజలు (కౌపీ సీడ్స్) మొలకెత్తాయి.
- ఒడిశాలోని నయాగఢ్ అడవుల్లో అరుదైన మెలానిస్టిక్ చిరుతపులి కనిపించింది.
- ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు, మణిపూర్ గవర్నర్‌గా అజయ్ కుమార్ భల్లా ప్రమాణ స్వీకారం చేశారు.
- రొమ్ము క్యాన్సర్ చికిత్సలో ఐఐటీ గువాహటి పరిశోధకులు ఇంజెక్ట్ చేయగల హైడ్రోజెల్‌ను ఆవిష్కరించారు.
- 1901 తర్వాత అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైన సంవత్సరంగా 2024 కొత్త రికార్డును సృష్టించింది.
- భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ)గా భువనేశ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు.
- దేశంలో మొట్టమొదటి గాజు వంతెన తమిళనాడులో ప్రారంభమైంది.
- ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో ఈ నెల 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరుగనున్న మహా కుంభమేళాకు 40 కోట్ల మంది వరకు వస్తారని అంచనా.
- గ్రామీణ భారత్ మహోత్సవ్ 2025 ఉత్సవాలను భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీలోని భారత్ మండపంలో ప్రారంభించారు.
- పుదుకోట జిల్లా ఇల్లూపూర్ తాలూకా పిలిప్పట్టి గ్రామంలో చోళుల కాలం నాటి శిలాశాసనం బయల్పడింది.
- రిపబ్లిక్ డే వేడుకలలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్య అతిథిగా హాజరయ్యారు 'స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్' అనే థీమ్‌తో పలు శకటాలను రూపొందించారు. ఈ వేడుకల్లో బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులతోపాటు పినపాక మల్టీ బ్యారెల్ రాకెట్ లాంచర్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి
- ప్రముఖ గుండె శస్త్ర చికిత్స నిపుణుడు కేఎం చెరియన్(80) కన్నుమూశారు. దేశంలో 50 ఏళ్ల క్రితం గుండెకు తొలి కరోనరీ ఆర్టరీ బైపాస్ గ్రాఫ్ట్ (ధమనుకు సంబంధించిన సర్జరీ) చేసిన వైద్యుడిగా చెరియన్ ఘనత సాధించారు.
- గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం పోలీస్, అగ్నిమాపక, పౌర భద్రత రంగాలకు చెందిన 942 మందికి గ్యాలంట్రీ, సర్వీస్ పతకాలు ప్రకటించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సాయుధ దళాలు, కేంద్ర సాయుధ దళాలకు చెందిన 93 మందికి శౌర్య పురస్కారాలను ప్రకటించారు.
- 'సైక్లోన్ మ్యాన్ ఆఫ్ ఇండియా', ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్రకు అమెరికన్ మెటియరలాజికల్ సొసైటీకి చెందిన సైంటిఫిక్ అండ్ టెక్నలాజికల్ యాక్టివిటీస్ కమిషన్ ఔట్‌స్టాండింగ్ సర్వీస్ అవార్డ్, 2025ను అందజేసింది.
- ది టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రపంచ విశ్వవిద్యాలయాల ర్యాకింగ్స్-2025లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్(ఐఐఎస్‌సీ) టాప్-100లో ఉంది.
- హైదరాబాద్‌లోని భారత జాతీయ సముద్ర సమాచార సేవల కేంద్రం (ఇన్‌కాయిస్) ప్రతిష్ఠాత్మక సుభాష్ చంద్రబోస్ ఆప్దా ప్రబంధన్ పురస్కార్-2025కు ఎంపికైంది.
- రామేశ్వరం ద్వీపాన్ని ప్రధాన భూభాగంతో కలిపే కొత్త పంబన్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయింది.
- దేశంలో ఓటర్ల సంఖ్య 96.88 కోట్ల నుంచీ 99.1 కోట్లకు పెరిగింది
- జాతీయ ఆరోగ్య మిషన్‌ను మరో ఐదేళ్ల పాటు కొనసాగించాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది.
- ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్‌లో (ఆపరేషన్ కగార్') అగ్రనేత చలపతి సహా 18 మంది మావోలు హతమయ్యారు
- దేశంలో మొదటిసారిగా ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని ఉత్తరాఖండ్ ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చింది.
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) శ్రీహరికోటలోని షార్ నుంచి జీఎస్ఎల్వీ రాకెట్-15 తో 100వ ప్రయోగాన్ని విజయవంతంగా పూర్తి చేసి చరిత్ర సృష్టించింది. ఇస్రో ఇప్పటివరకు 548 ఉపగ్రహాలను కక్ష్యల్లోకి చేరవేసి రికార్డు సాధించింది. వాటి మొత్తం బరువు 120 టన్నులు. అందులో 433 విదేశీ ఉపగ్రహాలు కావడం గమనార్హం.
- పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్య కోర్సుల అడ్మిషన్లలో నివాసం ఆధారంగా రిజర్వేషన్ల కోటాను సు ప్రీంకోర్టు రద్దు చేసింది.
- మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) నవీన్ చావ్లా కన్నుమూశారు.
- నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది.
- వక్ఫ్ సవరణ బిల్లును కొన్ని సిఫారసులతో సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ఆమోదించింది
- ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్టపరిచే చర్యలలో భాగంగా 2020 నుంచి నిలిపివేసిన కైలాశ్ మానస్ సరోవర్ యాత్రను 2025 వేసవి నుంచి పునరుద్ధరించాలని భారత్, చైనా నిర్ణయించాయి.
- మణిపూర్ సీఎం ఎన్ బీరెన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు.
- అయోధ్యలోని రామజన్మభూమి ఆలయ ప్రధాన పూజారి మహంత్ సత్యేంద్ర దాస్ కన్నుమూశారు.
- వివాహం చేసుకోకుండా కలిసి జీవిస్తున్న జంటలు ఇక నుంచి తమ సహజీవనంపై ఒప్పందం, రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని రాజస్థాన్ హైకోర్టు ఆదేశించింది.
- వక్ఫ్ సవరణ బిల్లును కొన్ని సిఫారసులతో సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ఆమోదించింది.
- పేద కుటుంబాలకు ఉచితంగా రేషన్ అందించే ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన (పీఎం జీకేఏవై) పథకంలోని లబ్ధిదారుల్లో అనర్హులైన వారిని ఏరి వేసేందుకు కేంద్రం చర్యలు ప్రారంభించింది.
- దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్ని కల్లో బీజేపీ ఘన విజయం సాధించింది.
- సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ (అందరితో కలిసి.. అందరి అభివృద్ధి కోసం) సిద్ధాంతమే తమ ప్రభుత్వాన్ని నడిపిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.
- బలవంతపు మత మార్పిడులను నిరోధించేందుకు రాజస్థాన్ ప్రభుత్వం కీలక బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టింది.
- ప్రాజెక్ట్ వాటర్ వర్త్ పేరుతో ఏర్పాటు చేయనున్న ప్రపంచంలోనే అత్యంత పొడవైన సముద్ర గర్భ కేబుల్ వ్యవస్థతో భారత్‌ను అనుసంధానించనున్నట్టు మెటా ప్రకటించింది. భూమి చుట్టుకొలత కన్నా పెద్దగా 50,000 కిలోమీటర్లకు పైగా పొడవైన ప్రాజెక్టు వాటర్వర్త్ ఐదు ప్రధాన ఖండాలను కలుపుతుంది.
- మహారాష్ట్రకు చెందిన ఆర్యన్ శుక్లా (14) ఒక రోజులో ఆరు గిన్నిస్ రికార్డులను సృష్టించాడు. ఐదు అంకెలు గల 50 సంఖ్యలను 25.19 సెకండ్లలో కూడిక చేసి రికార్డు సృష్టించాడు.
- లవ్ జిహాద్, బలవంతపు మతమార్పిడులను నిరోధించ డానికి చట్టం తీసుకురావాలని మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ 100వ రాకెట్ ప్రయోగం పూర్తి చేయడం గర్వకారణంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.
- ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నాయకురాలు, మాజీ సీఎం అతిషి ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలిగా ఎన్నికయ్యారు.
- ఆర్బీఐ మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రధాని నరేంద్ర మోదీకి ప్రిన్సిపల్ సెక్రెటరీగా నియమితులయ్యారు.
- పుదుచ్చేరిలోని మనకుల వినయగర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థి విశ్వ రాజ్‌కుమార్(20) ప్రపంచ జ్ఞాపకశక్తి లీగ్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచాడు.
- వరకట్న వేధింపుల నిషేధ చట్టంగా పేరొందిన ఐపీసీ సెక్షన్ 498ఏకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ సెక్షన్ కింద నేరం రుజువు చేసేందుకు భర్త వరకట్నం డిమాండ్ చేయాల్సిన అవసరం లేదని కోర్టు స్పష్టం చేసింది. వివాహిత పట్ల ఏ రకంగా క్రూరత్వం చూపినా ఈ చట్టం వర్తిస్తుందని పేర్కొన్నది. 'ఏ రకమైన క్రూరత్వం చూపించినా లేదా వరకట్నం డిమాండ్ చేసినా ఐపీసీ సెక్షన్ 498ఏ వర్తిస్తుంది. శిక్షార్హమైన నేరం అవుతుంది' అని ధర్మాసనం స్పష్టం చేసింది. 'మానసికంగా లేదా శారీరకంగా హాని తలపెట్టేందుకు ఉద్దేశపూర్వకంగా ప్రవర్తించినా (క్లాజ్-ఏ) లేదా మహిళ, ఆమె



కుటుంబాన్ని చట్టవిరుద్ధమైన డిమాండ్‌ను నెరవేర్చమని వేధించినా(క్లాజ్-బీ) సెక్షన్ 498ఏ వర్తిస్తుంది' అని పేర్కొన్నది.
- విదేశాల్లో ఎంబీబీఎస్ చదివి, అనంతరం భారత్‌లో ప్రాక్టీస్ చేయాలనుకునే విద్యార్థులకు నీట్-యూజీ పరీక్షలో అర్హత తప్పనిసరని సుప్రీం కోర్టు తీర్పు లో స్పష్టంచేసింది.
- ఢిల్లీ 9వ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా రాంలీలా మైదానంలోప్రమాణ స్వీకారం చేశారు.
- హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం ఉందని పేర్కొంటూ లోక్‌పాల్ జారీ చేసిన ఉత్తర్వులపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది
- ప్రపంచవ్యాప్త ఉత్తమ ఉన్నత విద్యాసంస్థల జాబితాలో భారత్‌కు చెందిన నాలుగు సంస్థలు చోటు దక్కించుకున్నాయి. టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టీహెచ్ఈ) వరల్డ్ రెప్యుటేషన్ ర్యాంకింగ్స్- 2025లో భారత్‌లో ఐఐఎస్‌సీ బెంగళూరు మొదటి, ఐఐటీ ఢిల్లీ రెండు, ఐఐటీ మద్రాస్ మూడు, శిక్ష ఓ అనుసంధాన్ నాలుగో ర్యాంకు పొందాయి.
- 26వ చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా జ్ఞానేశ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల కమిషనర్‌గా వివేక్ జోషి చార్జ్ తీసుకున్నారు.
- తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, ఏఐఏడీఎంకే నేత జయలలితకు చెందిన ఆస్తులను కర్ణాటక ప్రభుత్వం తమిళనాడుకు అప్పగించింది.
- జనవరి 13న ప్రారంభమైన మహా కుంభమేళాలో 60 కోట్లకు పైగా భక్తులు పుణ్య స్నానాలు చేశారని యూపీ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది.
- 1984లో ఢిల్లీలో జరిగిన సిక్కు వ్యతిరేక అల్లర్లకు సంబంధించిన హత్య కేసులో కాంగ్రెస్ మాజీ ఎంపీ సజ్జన్ కుమార్‌కు ఢిల్లీ కోర్టు జీవిత ఖైదు విధిస్తూ తీర్పునిచ్చింది.
- 'బెళగావి'పై కర్ణాటక, మహారాష్ట్ర మధ్య మళ్లీ చిచ్చు రేగింది. రెండు రాష్ట్రాల మధ్య సంవత్సరాలుగా నడుస్తున్న సరిహద్దు వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది.
- బాల్య వివాహాలను నివారించడానికి రాజస్థాన్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. పెళ్లి పత్రికలపై వధూవరుల పుట్టిన తేదీలు తప్పనిసరి అని పేర్కొంది.
- జాగ్వార్ ఫైటర్ దళానికి పూర్తిస్థాయిలో ఎంపికైన తొలి మహిళా పైలట్‌గా తనుష్క సింగ్ రికార్డ్ సృష్టించారు.
- స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ 'సెబీ' సారథిగా తుహిన్ కాంత పాండే నియమితులయ్యారు.
- నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణ భారత దేశానికి అన్యాయం జరుగుతుందని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ అన్నారు.
- రవాణా రంగంలో భారత్ సరికొత్త విప్లవాన్ని సాధించే దిశగా తొలి హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్‌ను సిద్ధం చేసుకున్నది. 422 మీటర్ల పొడవైన ఈ ట్రాక్‌ను రైల్వే శాఖ తోడ్పాటుతో మద్రాస్ ఐఐటీ అభివృద్ధి చేసింది. దీని ద్వారా 350 కిలోమీటర్ల ప్రయాణాన్ని 30 నిమిషాల్లోనే పూర్తి చేయవచ్చు. ఐదో రకం రవాణా వ్యవస్థగా హైపర్‌లూప్‌ను చెప్తున్నారు. వాక్యూమ్ ట్యూబుల్లో ఉండే ప్రత్యేక క్యాప్సూల్స్ ద్వారా రైళ్లు అత్యధిక వేగంతో ప్రయాణించేందుకు ఇది వీలు కల్పిస్తుంది.
- 6.2% GDP వృద్ధితో భారత్, FY-25 మూడో త్రైమాసికంలో ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది.
- కర్ణాటక రాజధాని బెంగళూరులోని బెంగళూరు సెంట్రల్ యూనివర్సిటీ కి మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలని ఆ రాష్ట్ర సర్కారు నిర్ణయించింది.
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకు బార్బడోస్ దేశం ప్రతిష్ఠాత్మకమైన 'ఆనరరీ ఆర్డర్ ఆఫ్ ఫ్రీడం ఆఫ్ బార్బడోస్' Honorary Order of Freedom of Barbados) పురస్కారాన్ని ప్రదానం చేసింది. కొవిడ్ మహమ్మారి సమయంలో మోదీ సమర్థ నాయకత్వం, విలువైన సహాయాన్ని గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేసింది. బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌లో మోదీ తరఫున విదేశాంగ సహాయ మంత్రి పబిత్రా మార్గెటిటా ఈ అవార్డును అందుకున్నారు.




- తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ డీలిమిటేషన్ వివాదంపై జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఏర్పాటుకు ఏడు రాష్ట్రాల సీఎంలను చెన్నైకు ఆహ్వానించారు. దక్షిణాదిలోని కర్ణాటక, కేరళ, ఆంధ్రా, తెలంగాణాతో పాటు పశ్చిమ బెంగాల్, ఒడిశా, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సీఎం స్టాలిన్ లేఖ రాశారు.
- గుజరాత్ జామ్‌నగర్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేశ్ అంబానీకి చెందిన వన్యప్రాణుల రక్షణ, పునరావాసం, సంరక్షణ కేంద్రమైన 'వంతార'ను ప్రధాని మోదీ ప్రారంభించారు.
- కేంద్ర న్యాయ శాఖ కార్యదర్శిగా అంజు రాఠీ రాణా నియమితులయ్యారు. ఈ పదవిలో నియమితురాలైన తొలి మహిళ ఆమె.
- దేశంలో 6,324 డాల్ఫిన్లు ఉన్నట్టు కేంద్ర ప్రభుత్వం తొలిసారి నదీ ఆవాస డాల్ఫిన్లపై 'ప్రాజెక్ట్ డాల్ఫిన్' సర్వే నివేదిక పేర్కొంది.
- మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము "నారీ శక్తి సె వికసిత్ భారత్" సమావేశాన్ని ప్రారంభించారు.
- "ఖేలో ఇండియా పారా గేమ్స్ 2025" మార్చి 20-27 వరకు న్యూఢిల్లీలో జరగనున్నాయి.
- ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని టీమ్ ఇండియా సొంతం చేసుకుంది. దుబాయ్ వేదికగా జరిగిన ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్‌లో న్యూజిలాండ్ పై నాలుగు వికెట్ల తేడాతో టీం ఇండియా గెలిచింది. భారతజట్టు కెప్టెన్ రోహిత్ శర్మకు మాన్ ఆఫ్‌ద మ్యాచ్, న్యూజిలాండ్ ఆటగాడు రచిన్ రవీంద్రకు మాన్ ఆఫ్‌ద సిరీస్ అవార్డులు లభించాయి.
- తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ 2025-26 రాష్ట్ర వార్షిక బడ్జెట్ కోసం తయారుచేసిన లోగోలో అధికారిక రూపాయి చిహ్నాన్ని తొలగించి ఆ స్థానంలో తమిళ పదం రూబాయిని చేర్చి జాతీయ విద్యా విధానాన్ని (ఎన్ఈపీ) వ్యతిరేకిస్తున్నట్లు కేంద్రానికి మరోసారి స్పష్టం చేశారు. జాతీయ కరెన్సీ చిహ్నాన్ని ఒక రాష్ట్రం తిరస్కరించడం చరిత్రలో ఇదే మొదటిసారి.
- స్పేడెక్స్ శాటిలైట్ల డీ-డాకింగ్(విడదీత) విజయవంతంగా జరిగిందని ఇస్రో ప్రకటించింది. దాంతో చంద్రయాన్-4 మార్గం సుగమం అయ్యింది. అంతరిక్షంలో ఉపగ్రహాలను కలిపే ప్రక్రియను డాకింగ్‌గా పిలుస్తారు. వాటిని మళ్లీ వేరే చేసే ప్రక్రియనే అన్‌డాకింగ్ అంటారు. డాకింగ్ టెక్నాలజీ కలిగి ఉన్న నాలుగో దేశంగా భారత్ నిలిచింది. అమెరికా, రష్యా, చైనా తర్వాత ఈ ఘనత సాధించిన దేశం భారత్.
- ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా ఆయుధాలు దిగుమతి చేసుకునే దేశాల్లో భారత్ రెండవ స్థానంలో ఉంది. ఉక్రెయిన్ మొదటి స్థానంలో నిలిచింది.
- ప్రపంచ వాయు నాణ్యత నివేదిక-2024 ప్రకారం అత్యంత కాలుష్య భరిత 20 నగరాల్లో 13 మన



దేశంలోనే ఉన్నాయి. కాలుష్య రాజధానుల్లో వరుసగా ఆరో ఏడాది కూడా ఢిల్లీ మొదటి స్థానంలో నిలిచింది.
- కాలుష్యంలో టాప్-5 దేశాలుగా చాద్‌జి, బంగ్లాదేశ్, పాకిస్థాన్, డీఆర్ కాంగో, ఇండియా ఉన్నాయి.

కాలుష్య భరిత రాజధానుల్లో టాప్-5 స్తానాలలో ఢిల్లీ-ఇండియా, ఎంజామెనా-చాద్, ఢాకా-బంగ్లాదేశ్,కిన్సాసా-కాంగో,ఇస్లామాబాద్-పాక్ నిలిచాయి.
- డబ్ల్యూపీఎల్ లో ముంబై ఇండియన్స్ టైటిల్ విజేతగా నిలిచింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా హర్మన్‌ప్రీత్ నిలిచింది. డబ్ల్యూపీఎల్ చరిత్ర లో 1000 పరుగులు పూర్తి చేసిన తొలి బ్యాటర్‌గా సివర్ బ్రంట్ రికార్డు నెలకొల్పింది. నాట్ సీవర్ ప్లేయర్ ఆఫ్ ద టోర్నీగా నిలిచింది.
- భారత పర్యటనలో ఉన్న యూఎస్ ఇంటలిజెన్స్ చీఫ్ తులసి గబ్బార్డ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఉగ్రవాదం, సైబర్ సెక్యూరిటీ తదితర అంశాలపై చర్చించారు. తులసి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ అధ్యక్షతన జరిగిన 20 దేశాల ఇంటెలిజెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారుల సంయుక్త సదస్సులో పాల్గొన్నారు.
- లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు తాము వ్యతిరేకం కాదని తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ స్పష్టం చేశారు. పునర్విభజన ప్రక్రియ జనాభాను నియంత్రించిన రాష్ట్రాలను శిక్షించేలా ఈ ప్రక్రియ ఉండకూడదన్నదే తమ అభిమతమని ఆయన స్పష్టం చేశారు.
- సుప్రసిద్ధ హిందీ సాహితీవేత్త, కవి వినోద్ కుమార్ శుక్లా (88) 'దీవార్ మే ఏక్ ఖిడ్కీ థీ' నవలకు 2024 జ్ఞాన్‌పీఠ్ పురస్కారం లభించింది. ఈ పురస్కారాన్ని అందుకున్న హిందీ రచయితల్లో శుక్లా 12వ వారు కాగా, ఛత్తీసగఢ్ నుంచి జ్ఞాన్‌పీఠ్ అందుకోనున్న తొలి రచయిత.



- భారతదేశం 1 బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మార్కును దాటి రికార్డు సాధించింది.
- త్రిపురలో ఆ రాష్ట్ర అధికార భాషల్లో ఒకటైన కోక్ బోరోక్‌కు ప్రస్తుతం వినియోగిస్తున్న బెంగాలీ లిపి స్థానంలో రోమన్ లిపిని అమలు చేయాలని గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది.
- కర్ణాటక ఎమ్మెల్యేలు అందరికీ 100 శాతం జీతాలు పెరిగాయి. కొత్త వేతనాల ప్రకారం ముఖ్యమంత్రి వేతనం రూ.75,000 నుంచి 1.5 లక్షలకు, మంత్రుల వేతనం రూ.60,000 నుంచి రూ.1.25 లక్ష లకు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వేతనం రూ.40,000 నుంచి రూ.80,000కు చేరింది. పెన్షన్ రూ.50,000 నుంచి రూ.75,000కు పెంచారు.
- సొంత టెలికాం టెక్నాలజీ ఉన్న టాప్-5 దేశాల సరసన భారత్ చేరిందని కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు.
- పెద్ద ఎత్తున నగదు వ్యవహారానికి సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేశారు.
- రామేశ్వరాన్ని తమిళనాడుతో కలుపుతూ నిర్మించిన కొత్త పంబన్ రైల్వే బ్రిడ్జను ఏప్రిల్ ఆరో తేదీన ప్రధాని మోదీ ప్రారంభించారు.
- ప్రపంచంలో శక్తివంతమైన పాస్ పోర్టుల జాబితాలో భారత్ నిరుడు 147వ ర్యాంకులో ఉండగా, ఈ ఏడాది 148వ ర్యాంకుకు పడిపోయింది.
- సుదీర్ఘ చర్చ అనంతరం వివాదాస్పద వక్ఫ్ సవరణ బిల్లు- 2025 ఏప్రిల్ 4న పార్లమెంట్ ఆమోదం పొందింది.
- లోక్‌సభలో ఒక కొత్త రికార్డు నమోదైంది. ఒకే రోజు 202 మంది ఎంపీలు ఏప్రిల్ 3న ఐదు గంటలకు పైగా జీరో అవర్లో ప్రసంగించి రికార్డు సృష్టించారు.
- 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు.
- ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితా 2025 లో భారత్ 205 మంది బిలియనీర్లతో మూడో స్థానంలో నిలిచింది. ఆసియాలోనే అత్యంత సంపన్నుడు, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ 92.5 బిలియన్ డాలర్ల సంపదతో ఈ జాబితాలో 18వ స్థానంలో నిలిచారు. గౌతమ్ అదానీ 56.3 బిలియన్ డాలర్ల సంపదతో 28వ స్థానంలో ఉన్నారు.
- అత్యంత సంపన్న భారతీయ మహిళగా సావిత్రి జిందాల్ నిలిచారు.
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వ్యూహాత్మక ప్రాంతమైన కర్ణాటకలోని కర్వార్ నావికా దళ స్థావరంలో ఇండియన్ ఓషన్ షిప్ సాగర్‌ను ప్రారంభించారు.
- జర్మనీ తత్వవేత్త, సోషలిస్టు నేత, కమ్యూనిజం రూపకర్త కార్ల్ మార్క్స్ విగ్రహాన్ని చెన్నైలో ప్రతిష్టించనున్నారు.
- జమిలి ఎన్నికల ప్రక్రియ 2029 లోక్‌సభ ఎన్నికల తర్వాతే ప్రారంభమవుతుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.
- అప్రమత్తంగా నిమిషాల్లోనే ఘటన స్థలానికి చేరుకునేందుకు గుజరాత్ పోలీసులు 'జీపీ-ద్రష్టి' అనే డ్రోన్ వ్యవస్థను ప్రారంభించారు.
- తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన 'నీట్' మినహాయింపు బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరస్కరించారు.
- జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌తో కూడిన ధర్మాసనం రాజ్యాంగంలోని 201 అధికరణ కింద రాష్ట్రపతి నిర్వహించాల్సిన బాధ్యతలు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయని స్పష్టం చేసింది. 201 అధికరణ ప్రకారం గవర్నర్ ఒక బిల్లుకు సమ్మతి తెలియచేయకుండా రిజర్వ్‌లో ఉంచితే అప్పుడు అది రాష్ట్రపతి పరిధిలోకి వెళుతుంది. దానికి రాష్ట్రపతి సమ్మతి తెలియచేయాలి. అయితే ఇందుకు కాల పరిమితిని రాజ్యాంగం నిర్దేశించలేదు. అలాంటి బిల్లులను తిరస్కరించే అధికారం రాష్ట్రపతికి లేదని, సమ్మతి తెలియ చేయడం లేదా పెండింగ్‌లో ఉంచడం తప్ప రాష్ట్రపతికి వేరే ప్రత్యామ్నాయం లేదని సుప్రీంకోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది. 201 అధికరణ కింద రాష్ట్రపతి నిర్వర్తించే అధికారాలు ఈ చట్టానికి అతీతమని భావించరాదని మూడు నెలలకు మించి జాప్యం జరిగిన పక్షంలో తగిన కారణాలను నమోదు చేసి సంబంధిత రాష్ట్రానికి తెలియ చేయాలని ధర్మాసనం తీర్పులో ఆదేశించింది.
- ఉత్తరాఖండ్‌లో చార్థామ్ యాత్రలో యము నోత్రి, గంగోత్రి, కేదార్నాథ్, బద్రీనాథ్‌లను సందర్శిస్తారు.
- ప్రఖ్యాత సైకత శిల్పి సుదర్శన్ పట్నాయక్ ఇసుకతో శిల్ప కళను ప్రదర్శించటంలో ఆయన చేసిన కృషికి గాను 'ద ఫ్రెడ్ డారింగ్టన్ శాండ్ మాస్టర్ అవార్డ్'ను అందుకున్నారు.
- తమిళనాడు ప్రభుత్వం గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం లేకుండా పది చట్టాలను గెజిట్లో నోటిఫై చేసింది
- ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయ పరిపాలనా అధినేత్రి, రాజయోగిని దాది రతన్ మోహిని (101) అహ్మదాబాద్‌లో మరణించారు.
- జమ్ము కశ్మీర్లోని ఉధంపూర్లో ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి వాతావరణ మార్పుల పరిశోధన కేంద్రాన్ని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ ప్రారంభించారు.
- పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ (సవరణ) చట్టం దేశవ్యాప్తంగా ఏప్రిల్ 8నుంచి అమలులోకి వచ్చింది.



- మన దేశంలోని బ్యాంకు ఖాతాదారుల్లో 39.2 శాతం మంది, గ్రామీణ ప్రాంతాల్లో 42.2 శాతం మహిళా బ్యాంకు ఖాతాదారులు ఉన్నారు.
- సీపీఎం ప్రధాన కార్యదర్శిగా కేరళ మాజీ మంత్రి ఎంఏ బేబీ ఎన్నికయ్యారు.
- హైదరాబాద్ స్టార్టప్ కంపెనీ 'స్కైరూట్ ఏరోస్పేస్' విక్రమ్-1 రాకెట్ కోసం సిద్ధం చేసిన 'కలాం-100' ఇంజిన్‌ను విజయవంతంగా పరీక్షించింది. ఈ ప్రయోగం మూడో స్టేజీని 'కలాం-100' ఇంజిన్తో చేపట్టనున్నారు.
- ఆక్సియమ్-4 మిషన్లో భాగంగా భారత్‌కు చెందిన వ్యోమగామి శుభాన్షు శుక్లా వచ్చేనెల అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి పయనించనున్నారు. భారత వ్యోమగామి రాకేశ్ శర్మ రోదసి యాత్ర చేసిన నాలుగు దశాబ్దాల తర్వాత శుభాన్షు ఈ గౌరవాన్ని దక్కించుకోనున్నారు. శుభాంశు శుక్లా, అక్కడ వోయేజర్ టార్డిగ్రేడ్స్ (నీటి ఎలుగుబంట్లు)పై ప్రయోగాలు చేయబోతున్నారు.
- భారతదేశ వారసత్వ సంపదలు భగవద్గీత, భరత ముని రచించిన నాట్యశాస్త్రం రాతప్రతులు యునెస్కోకు చెందిన మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్లో చోటు దక్కించుకున్నాయి.
- సౌర కుటుంబం ఆవల ఉన్న కే2-18బీ గ్రహంపై జీవానికి మూలమైన ఆనవాళ్లు ఉన్నట్లు భారత సంతతి శాస్త్రవేత్త ప్రొఫెసర్ నిక్కీ మధుసూదన్ గుర్తించారు. కేంబ్రిడ్జ్ వర్సిటీ పరిశోధకుల బృందం ఆయన నాయకత్వంలో 120 కాంతి సంవత్సరాల దూరంలో ఆ ప్లానెట్ ఉన్నదని చెప్పింది.
- సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ దినేశ్ మహేశ్వరి 23వ లా కమీషన్ చైర్పర్సన్‌గా నియమితులయ్యారు.
- దేశంలో ప్రతి 10 లక్షల మంది జనాభాకు కేవలం 15 మంది జడ్జీలు మాత్రమే ఉన్నారు. వాస్తవానికి 50 మంది న్యాయమూర్తులు ఉండాలని 1987లో లా కమిషన్ సిఫార్సులు చేసింది.
- సతీసమేతంగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడి వాన్స్ భారత్ వచ్చారు.
- భారత్‌లో 2001-2019 మధ్య కాలంలో అధిక ఎండలు, చలి కారణంగా కనీసం 35 వేల మంది ప్రాణాలు కోల్పోయారని ఓ అధ్యయనం పేర్కొంది.
- కేరళలో కొత్తగా నిర్మించిన విజిన్‌జమ్ బహుళ ప్రయోజనాల పోర్టును ప్రధాని మోదీజాతికి అంకితం చేశారు
- కొన్ని రోజుల క్రితం భారత్ నిలిపివేసిన అధునాతన దేశీయ తేలికపాటి హెలికాప్టర్ ధ్రువ్ కార్యకలాపాలను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 71 మందికి 'పద్మ' పురస్కారాలను ప్రదానం చేశారు.
- కాంగ్రెస్ నాయకురాలు, మాజీ కేంద్రమంత్రి డాక్టర్ గిరిజా వ్యాస్ అహ్మదాబాద్‌లో తుదిశ్వాస విడిచారు.
- దేశవ్యాప్తంగా 513మంది మహిళా ఎంపీలు, ఎమ్మెల్యేలున్నారు. వీరిలో 17మంది మహిళా ప్రజాప్రతినిధులు బిలియనీర్లు, 28%మంది నేరచరితులు ఉన్నట్టు అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) పేర్కొంది.
- కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టనున్న జనాభా లెక్కల సేకరణలోనే కులగణనను కూడా చేర్చాలని నిర్ణయించింది.
- ప్రముఖ చరిత్రకారుడు, విద్యావేత్త, భారత చారిత్రక పరిశోధన మండలి(ఐసీహెచ్ఆర్) మాజీ చైర్మన్ ఎంజీఎస్ నారాయణన్ (93) కోజికోడ్‌లో కన్నుమూశారు.

# జాతీయం
## రౌండప్ 2025

- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మాజీ చైర్మన్ డాక్టర్ కృష్ణస్వామి కస్తూరి రంగన్ (84) కన్నుమూశారు
- భారత నౌకాదళం స్వదేశీ గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్ ఐఎన్ఎస్ సూరత్‌ను విజయవంతంగా పరీక్షించింది.
- కేవలం 14 ఏళ్ల వయస్సులోనే గుజరాత్ టైటాన్స్‌పై 35 బంతుల్లో సెంచరీ సాధించి వైభవ్ సూర్యవంశీ సంచలనం సృష్టించాడు. పురుషుల T-20 క్రికెట్‌లో సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడిగా వైభవ్ నిలిచాడు.
- ఎన్నికల సేవలకు సంబంధించిన 40కి పైగా యాప్‌లను ఏకీకృతం చేస్తూ ఈసీఐ 'ఈసీఐనెట్' అనే కొత్త డిజిటల్ వేదికను ప్రవేశపెడుతోంది. ఇందులో అభ్యర్థుల వివరాలు, ఓటర్ల సేవలు, ఫలితాల వెబ్‌సైట్లు వంటి అన్ని సేవలు ఒకే చోట లభ్యం కానున్నాయి.
- హైదరాబాద్‌లో 'మిస్ వరల్డ్ – 2025' వేడుకలు గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో ప్రారంభమయ్యాయి.
- భవిష్యత్తులో భారత్‌లో జరిగే ఉగ్రదాడులను యుద్ధంగా పరిగణిస్తామని భారత ప్రభుత్వం హెచ్చరించింది.
- త్రిభాషా సూత్రంతో కూడిన జాతీయ విద్యా విధానం(ఎన్ఈపీ)–2020ను అమలు చేసేలా తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీం కోర్టు కొట్టివేసింది.
- పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌తో సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసిన కేంద్రం, రాజస్థాన్, హరియాణా, హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీ రాష్ట్రాలకు సింధు జలాలను మళ్లించాలని నిర్ణయించింది
- పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత్ చేస్తున్న ప్రతీకార దాడులలో జైషే మహ్మద్ అధినేత మసూద్ అజర్ సోదరుడు, కాందహార్ విమాన హైజాక్ సూత్రధారి అబ్దుల్ రవూఫ్ అజర్ మరణించాడు.
- భారత మహిళలక్రికెట్ జట్టు శ్రీలంకను 97 పరుగుల తేడాతో ఓడించి ట్రై సిరీస్ గెలిచింది. భారత జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన మహిళల వన్డేల్లో అత్యధిక సిక్సర్లు (54)కొట్టిన బ్యాటర్‌గా అవతరించింది
- భారత్ కు వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని పెంచి పోషించడమేగాక మన దేశంపై విషం చిమ్ముతున్న పాకిస్థాన్ ను అంతర్జాతీయంగా ఏకాకిని చేసేందుకు కేంద్రం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. వీటికి శశిథరూర్ (కాంగ్రెస్), రవిశంకర్ ప్రసాద్ (బీజేపీ), బైజయంత్ పాండా (బీజేపీ), సంజయ్‌కుమార్ ఝా (జేడీ–యూ), కనిమొళి (డీఎంకే), సుప్రియా సూలె (ఎన్సీపీ–ఎస్పీ), శ్రీకాంత్ శిండే (శివసేన)లు నేతృత్వం వహిస్తున్నారు.
  శశిథరూర్ టీమ్ : అమెరికా, పనామా, గయానా, బ్రెజిల్, కొలంబియా
  కనిమొళి టీమ్: రష్యా, స్పెయిన్, గ్రీస్, స్లోవేనియా, లాట్వియా
  రవిశంకర్ ప్రసాద్ టీమ్ : యూకే, ఫ్రాన్స్, జర్మనీ, ఈయూ, ఇటలీ, డెన్మార్క్
  సుప్రియా సూలే టీమ్ : ఈజిప్ట్, ఖతార్, ఇథియోపియా, దక్షిణాఫ్రికా
  బైజయంత్ పాండా టీమ్ : సౌదీఅరేబియా, కువైట్, బహ్రెయిన్, అల్జీరియా
  సంజయ్‌కుమార్ ఝా టీమ్ : ఇండోనేసియా, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, జపాన్, సింగపూర్
  శ్రీకాంత్ శిండే టీమ్: యూఏఈ, లైబీరియా, డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, సియెర్రా లియోన్
- సీమాంతర ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ అంతం చేసే వరకు సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తామని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ స్పష్టం చేశారు.
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ను రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ మర్యాద పూర్వకంగా ఖతార్ వేదికగా కలిశారు.
- భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ బాధ్యతలు చేపట్టారు.
- భారత్ పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన డ్రోన్ల విధ్వంసక వ్యవస్థ 'భార్గవాస్త్ర'ను విజయవంతంగా పరీక్షించారు.
- భారత్ ఎస్–400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్ అదనపు యూనిట్స్‌ని రష్యా నుంచి దిగుమతి చేసుకోవాలని నిర్ణయించింది
- దేశంలోనే తొలి ప్రైవేట్ హెలికాప్టర్ల తయారీ కేంద్రం కర్ణాటక రాష్ట్రంలో ఏర్పాటు కానుంది.
- ప్రఖ్యాత పర్వతారోహకుడు కామి రిటా ఎవరెస్టు శిఖరాన్ని అతను 31వ సారి ఎక్కాడు.
- గుజరాత్‌లోని దాహొద్‌లో లోకేమోటివ్ ఉత్పత్తి ప్లాంట్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు.
- వియత్నాం నుంచి ఒడిశా గవర్నర్ హరిబాబు బుద్ధుడి అవశేషాలను ఇండియాకు తీసువచ్చారు.
- కోల్‌కతా జగన్నాథ రథానికి ఈసారి సుఖోయ్ యుద్ధ విమానాల కోసం తయారు చేసిన టైర్లు వాడనున్నారు.
- ప్రధాని మోదీకి ట్రినిడాడ్ అండ్ టొబాగో అత్యున్నత పౌర పురస్కారాన్ని ప్రదానం చేసింది. ఆయనను 'ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్ అండ్ టొబాగో'తో సత్కరించింది. ఈ పురస్కారాన్ని ట్రినిడాడ్ అండ్ టొబాగో ప్రధాని కమ్లా పెర్సద్–బిస్సెస్సర్ ప్రకటించారు
- భారత నావికా దళంలో ఫైటర్ పైలట్‌గా శిక్షణ పొందిన తొలి మహిళగా సబ్ లెఫ్టినెంట్ ఆస్థా పూనియా నిలిచారు
- భారత్‌లో అభివృద్ధి చేసిన మొదటి డెంగ్యూ టీకా త్వరలో అందుబాటులోకి రానుంది. సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా అభివృద్ధి చేసిన 'టెట్రావాక్స్–విడి' నాలుగు రకాల డెంగ్యూ జ్వరాల నుంచి రక్షణ కల్పిస్తుంది.




**2025 ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఒక్కసారిగా దాడి చేసి పర్యాటకులను వారి మతం అడిగి మరీ కాల్చి చంపేశారు. హిందూ మహిళలు తమ కళ్ల ముందే భర్తలను కోల్పోయి రోదించారు. ఉగ్రవాదులు జరిపిన మారణహోమంలో మొత్తం 26 మంది మరణించారు. పహల్గాంలో యాత్రికుల మతం తెలుసుకొని మరీ పురుషులను మాత్రమే చంపి మహిళల పసుపు కుంకుమలను ఉగ్రవాదులు చెరిపేయడంతో దేశ ప్రజలందరూ ప్రతీకార వాంఛతో రగిలిపోయారు. పాకిస్థాన్‌కు సరైన గుణపాఠం చెప్పాల్సిందేనని కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు నినదించారు. పాక్‌పై ప్రారంభించిన ప్రతి దాడులకు 'ఆపరేషన్ సిందూర్' అని వ్యూహాత్మకంగా నామకరణం చేశారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు తెలియజేసే బాధ్యతను ఇద్దరు మహిళా సైనికాధికారులకు అప్పగించారు.**

- భారతీయ రైల్వే కొత్త యాప్ 'రైల్ వన్' యాప్‌ని ప్రారంభించింది. ప్రయాణికులకు ఒకేచోట అన్ని సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో సూపర్ యాప్‌ని తీసుకువచ్చింది.
- ఆరేళ్ల తెగ్‌బీర్ సింగ్ రష్యాలో అతిపెద్ద శిఖరం మౌంట్ ఎల్‌బ్రుస్‌ను అధిరోహించాడు. ఆ పర్వతం సుమారు 5642 మీటర్ల ఎత్తు ఉంది.
- మిస్సైల్ సామర్థ్యం కలిగిన యుద్ధనౌక ఐఎన్ఎస్ తమల్ జలప్రవేశం చేసింది. భారతీయ నౌకాదళం కోసం దీన్ని రష్యాలో నిర్మించారు
- బయోలాజికల్ ఈ సంస్థ హెచ్‌పీవీ9 వ్యాక్సిన్‌ను ఉత్పత్తి చేయనున్నది. దీని కోసం చైనీస్ కంపెనీ రెక్‌బయోతో ఒప్పందం కుదుర్చుకున్నది.
- తన వారసుడిని ఎంపిక చేసుకునే అధికారం దలైలామాకే ఉంటుందని కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు చేసిన వ్యాఖ్యలపై చైనా అభ్యంతరం వ్యక్తం చేసిన దరిమిలా మతానికి సంబంధించిన వ్యవహారాలపై తాము ఎటువంటి వైఖరి తీసుకోలేదని భారత్ స్పష్టం చేసింది.
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో నాలుగో అతిపెద్ద దేశంగా నిలిచిన భారత్, అత్యంత సామాజిక సమానత్వం ఉన్న దేశాల్లోనూ నాలుగో స్థానంలో నిలిచింది.
- ఇంటర్నేషనల్ స్పేస్‌స్టేషన్ కు వెళ్లిన భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా మెంతి, పెసర విత్తనాలు పెంచుతున్నారు. జీరో గ్రావిటీ వాతావరణంలో ఈ మొక్కల పెరుగుదల ఎలా ఉంటుందోనన్న దానిపై ఆయన అధ్యయనం చేస్తున్నారు.
- ప్రముఖ న్యాయవాది ఉజ్వల్ నికమ్, మాజీ దౌత్యవేత్త హర్షవర్ధన్ శ్రింగ్లా, చరిత్రకారిణి మీనాక్షి జైన్, కేరళ సామాజికవేత్త, ఉపాధ్యాయుడు సదానంద్ రాజ్యసభ సభ్యులుగా నామినేట్ అయ్యారు.
- భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో), భారత వైమానిక దళం సంయుక్తంగా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన 'అస్త్ర' క్షిపణి పరీక్షలు విజయవంతం అయ్యాయి. గగనతలం నుంచి గగనతలంలోని లక్ష్యాల్ని ఛేధించగల 'అస్త్ర'ను సుఖోయ్–ఎంకేఐ యుద్ధ విమానంతో ఒడిశా తీరంలో ప్రయోగించారు.
- మరాఠా పాలకులు నిర్మించిన అసాధారణ కోట, సైనిక వ్యవస్థను సూచించే 'మరాఠా మిలిటరీ ల్యాండ్‌స్కేప్స్'ను యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చినట్టు ఎక్స్‌లో ప్రకటించింది.
- 'విష్ణు' అనే ఈ శక్తివంతమైన కొత్త హైపర్ సోనిక్ క్షిపణి పరీక్షకి భారతదేశం సిద్ధమవుతోంది. ఏ రాడార్ వ్యవస్థ దీనిని ట్రాక్ చేయలేదు. ఏ వాయు రక్షణ వ్యవస్థ దానిని ఆపలేదు. ఇది మాక్ 10 గరిష్ట వేగాన్ని కలిగి ఉంటుంది.
- తమిళనాడు విల్లుపురం జిల్లాలోని సెంజి కోటను ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తించింది.
- గూగుల్ ఏఐ టూల్ జెమినీ తాజా వెర్షన్ ఇకపై భారతీయ యూజర్లందరికీ అందుబాటులోకి రానుంది.
- విండ్‌హొక్‌లో జరిగిన కార్యక్రమంలో ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్ అవార్డును నమీబియా అధ్యక్షురాలు నెటుంబో ప్రధాని మోదీకి బహూకరించారు.
- ఆసియాలోనే అత్యంత వృద్ధ ఏనుగు **వత్సల** మధ్యప్రదేశ్‌లోని పన్నా టైగర్ రిజర్వ్‌లో చనిపోయింది.
- ఆకాశ్ ప్రైమ్ మిసైల్‌ను భారత్ విజయవంతంగా పరీక్షించింది. దీనిని లద్దాఖ్‌లో పరీక్షించారు. 4,500 మీటర్ల ఎత్తులో పని చేసే విధంగా దీనిని రూపొందించారు. రెండు అత్యంత వేగవంతమైన గగనతల లక్ష్యాలను ఆకాశ్ ప్రైమ్ విజయవంతంగా ధ్వంసం చేసింది. షార్ట్ రేంజ్ బ్యాలిస్టిక్ మిసైల్స్ పృథ్వి–2. అగ్ని–1లను కూడా భారత్ విజయవంతంగా పరీక్షించింది.
- దేశంలో అత్యంత పరిశుభ్ర నగరాల జాబితాలో వరుసగా ఎనిమిదోసారి ఇండోర్ మొదటిస్థానంలో నిలిచింది. స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేశారు. రెండో స్వచ్ఛమైన నగరంగా సూరత్, మూడో స్థానంలో ముంబై మహానగరం నిలిచాయి.
- నిషేధిత ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్నాడు. పీఓకేలోని గిల్జిత్ బల్టిస్థాన్ అనే ప్రాంతంలో అతడి కదలికల్ని భారత నిఘా వర్గాలు గుర్తించాయి.
- కొవిడ్–19 ఇన్ఫెక్షన్, కొవిడ్ టీకాలకు నాడీ సంబంధ సమస్యలకు సంబంధం ఉన్నట్లు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్ తెలిపింది.
- రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం ప్రార్థనలో భగవద్గీత శ్లోకాల పారాయణాన్ని ఉత్తరాఖండ్ ప్రభుత్వం తప్పనిసరి చేసింది.
- 'ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన' పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధికి ఏటా 24 వేల కోట్లరూపాయలు కేటాయించారు.
- యాక్సియమ్–4 మిషన్ విజయవంతమైంది. భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా అంతరిక్ష ప్రయాణం నుంచీ విజయవంతంగా భూమిని చేరుకున్నాడు. స్పేస్ స్టేషన్‌లో శుభాన్షు శుక్లా ఆస్ట్రోనాట్ నికోల్ అయర్స్‌చే హెయిర్ కటింగ్ చేయించుకున్నాడు.
- ముంబై లో బాంద్రా కుర్లా కాంప్లెక్స్ లోని మేకర్ మ్యాక్సిటీ మాల్‌లో టెస్లా తన తొలి షోరూంను ప్రారంభించింది.
- ప్రపంచంలోనే అత్యంత వృద్ధ మారథానర్ 114 ఏండ్ల దిగ్గజ మారథాన్ రన్నర్ ఫౌజాసింగ్ ఒక రోడ్డు ప్రమాదంలో మరణించారు.
- రేబిస్‌తో మన దేశంలో ఏటా 5,700 మందికిపైగా మరణిస్తున్నారని భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) పేర్కొంది.
- ప్రధాని నరేంద్ర మోదీ భారత దేశానికి వరుసగా సుదీర్ఘ కాలం పనిచేసిన రెండో ప్రధానిగా రికార్డు సృష్టించారు. జులై 25 నాటికి మోదీ 4,078 రోజులు పదవీ కాలం పూర్తి చేసుకున్నారు. నిరంతరాయంగా దీర్ఘకాలం పనిచేసిన కాంగ్రెసేతర ప్రధానిగా ఆయన రికార్డు సాధించారు. అంతకు ముందు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 4,077 రోజులు నిరంతరాయంగా పదవిలో ఉన్నారు. నిరంతరాయ పాలన రికార్డు మన మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉంది. 1947 ఆగస్టు 15 నుంచి ఆయన మరణించే 1964 మే 27 వరకు 6,130 రోజుల పాటు నెహ్రూ నిరంతరాయంగా ప్రధాన మంత్రిగా ఉన్నారు.
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ప్రపంచంలోనే అత్యంత విశ్వసనీయ నేతగా గుర్తింపు లభించింది.
- మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను కేంద్ర ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడిగించింది. ఆగస్టు 13 నుంచి ఇది అమల్లోకి వస్తుంది.
- ఉప రాష్ట్రపతి జగ దీప్ ధన్‌ఖడ్ అనారోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేశారు.
- వివాహేతర సంబంధాల్లో భారత్ ప్రపంచ ర్యాంకింగ్స్ లో ఆరో స్థానంలో నిలిచిందని గ్లోబల్ డేటింగ్ ప్లాట్‌ఫామ్ అష్లే మాడిసన్ నివేదిక వెల్లడించింది.
- ఐఆర్‌డీఏఐ ఛైర్‌పర్సన్‌గా మాజీ ఐఏఎస్ అధికారి, ఆర్థిక శాఖ మాజీ కార్యదర్శి అజయ్ సేథ్‌ను నియమించారు.
- భారత వైమానిక దళం(ఐఏఎఫ్) చరిత్రలో 62 సంవత్సరాల సుదీర్ఘ సేవలందించిన ఫైటర్ జెట్ మిగ్–21 రిటైర్ కాబోతున్నది. మిగ్ స్థానంలో తేజస్ జెట్లు చేరనున్నాయి.
- యూజీసీ, ఏఐసీటీఈ, ఎన్‌సీటీఈ తదితర సంస్థలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకొస్తూ ఒక సరికొత్త ఏకీకృత ఉన్నత విద్యా నియంత్రణ సంస్థను ఏర్పాటు చేస్తున్నారు.
- బీహార్ ఓటర్ జాబితా నుంచి 52 లక్షల మందికి పైగా పేర్లను తొలగించినట్టు ఎన్నికల కమిషన్ (ఈసీ) తెలిపింది.

- 334 నమోదిత, గుర్తింపు పొందని పార్టీలను డీలిస్ట్ చేసినట్లు ఎన్నికల కమిషన్ (ఈసీ) ప్రకటించింది.
- దేశంలో ప్రస్తుతం అమలవుతున్న ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై) పథకం కింద లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీగా అందజేయడానికి 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.12 వేల కోట్లు కేంద్ర మంత్రివర్గం కేటాయించింది.
- ఈ ఏడాది ఫిబ్రవరిలో లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఆదాయపు పన్ను బిల్లు 2025ను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించింది.
- దేశ చరిత్రలో అత్యధిక కాలం కేంద్ర హోంశాఖ మంత్రిగా పని చేసిన వ్యక్తిగా అమిత్ షా రికార్డు సృష్టించారు. ఇప్పటి వరకూ బీజేపీ అగ్ర నేత ఎల్‌కే అద్వానీ పేరుతోఉన్న రికార్డును షా బద్దలు కొట్టారు. షా హోంశాఖ బాధ్యతలు స్వీకరించి ఆరు సంవత్స



రాల 64 రోజులు పూర్తైంది. దాదాపు 2,194 రోజులు అమిత్ షా హోం మంత్రిగా పనిచేశారు.
- నంబియో సేఫ్టీ ఇండెక్స్ (Numbeo Safety Index) ప్రపంచవ్యాప్తం గా ఉన్న సురక్షిత నగరాలు, దేశాలు-2025 జాబితాను విడుదల చేసింది. ప్రపంచంలోని అత్యంత సురక్షితమైన దేశాల జాబితాలో భారత్ 67వ స్థానంలో నిలిచింది. దేశంలో టాప్-10 నగరాలు వరుసగా మంగళూరు, వడోదర, అహ్మదాబాద్, సూరత్, జైపూర్, నవీ ముంబై, తిరువనంతపురం, చెన్నై, పుణె, చండీగఢ్ ఉన్నాయి.
- జమ్ముకశ్మీర్ మాజీ గవర్నర్ బీజేపీ సీనియర్ నాయకుడు సత్యపాల్ మాలిక్ కన్నుమూశారు.
- జార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) వ్యవస్థాపకుడు, సీనియర్ గిరిజన నేత, శిబూ సోరేన్ కన్నుమూశారు.
- తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఓపెన్-బుక్ ఎగ్జామ్స్‌ను 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని సీబీఎస్‌ఈ నిర్ణయించింది.
- పరిమాణంలో సూర్యుడి కన్నా 3,600 కోట్ల రెట్ల పెద్దదైన కృష్ణ బిలాన్ని ఖగోళ శాస్త్రవేత్తలు గుర్తించారు.
- భారత సైన్యం, వాయుసేనలో సేవలందిస్తున్న చేతక్, చీతా హెలికాప్టర్లు త్వరలో సేవలనుంచి తప్పుకోనున్నాయి.
- మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్‌పూర్ జిల్లాలో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జీఎస్ఐ)కు చెందిన జియాలజిస్టులు బంగారం నిక్షేపాలను గుర్తించారు.
- లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్(ఎల్‌సీఏ) తేజస్ ఎంకే 1ఏ యుద్ధ విమానం మహారాష్ట్రలోని నాసిక్ ఎయిర్‌బేస్ నుంచి విజయవంతంగా పరీక్షించారు. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌కు చెందిన మూడవ ఉత్పత్తి కేంద్రం నుంచి హిందుస్థాన్ టర్బో ట్రైనర్ ఈ విమానాన్ని స్వదేశీ పరిజ్ఞానంతో డిజైన్ చేశారు.
- మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాలరావు తన ఆయుధాన్ని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవంద్ర ఫడ్నవీస్‌కు అప్పగించి లొంగిపోయారు.
- మావోయిస్టు పార్టీలో మరో కీలక సభ్యుడు, మోస్ట్ వాంటెడ్ తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేష్ 140 మంది దళంతో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ ఎదుట లొంగిపోయారు.
- అహ్మదాబాద్ వేదికగా 2030 కామన్‌వెల్త్ క్రీడలు జరగనున్నాయి.
- శక్తివంతమైన పాస్ పోర్టు జాబితాలో భారత్ ర్యాంకు దిగజారింది. 2025 హెన్లీ పాస్‌పోర్టు ఇండెక్స్‌లో 57 దేశాలకు వీసారహిత ప్రయాణ సదుపాయం ఉన్న భారత్ ర్యాంకు 85కి పడిపోయింది. గత ఏడాది 62 దేశాలకు వీసారహిత ప్రయాణ సదుపాయం ఉన్న భారత్ పాస్‌పోర్టు ఇండెక్స్‌లో 80వ ర్యాంకులో ఉండేది.
- భారత అంతరిక్ష రంగంలో అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపడుతున్న ఇస్రో 2040లో చందమామపైకి భారత వ్యోమగామిని పంపనున్నట్లు ఇస్రో చీఫ్ నారాయణన్ తెలిపారు.
- కెన్యా మాజీ ప్రధాని రైలా ఒడింగ కేరళలో ఆస్పత్రిలో గుండెపోటుతో మృతిచెందారు.
- గోవా మాజీ సీఎం రవి నాయక్ కన్నుమూశారు.
- ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్‌కు చెందిన భరత్ తమ్మినేని(36) ప్రపంచంలోని 14 ఎత్తయిన పర్వతాల్లో 9 ఎత్తయిన పర్వతాలెక్కిన తొలి భారతీయుడిగా అరుదైన రికార్డ్ సృష్టించారు.
- తొలిసారి చేపట్టిన డీఎన్ఏ ఆధారిత లెక్కింపులో భారత్‌లో అడవి ఏనుగులు సరాసరి 22,446 ఉన్నట్లు తేలింది. (2017 నాటి ఏనుగుల సంఖ్య 27,312)
- భారత్‌లో 2022 ఏడాదితో పోల్చితే 2023లో జననాల సంఖ్య తక్కువగా, మరణాల సంఖ్య ఎక్కువగా నమోదైంది. 'సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టం' (సీఆర్ఎస్) ఆధారంగా రూపొందిన నివేదిక ప్రకారం, మనదేశంలో 2022లో జననాలు 2.54 కోట్లుకాగా, 2023లో 2.52కోట్లకు తగ్గింది. జననాల సంఖ్యలో 2,32,000 తగ్గుదల ఉందని నివేదిక పేర్కొన్నది. మరణాల సంఖ్య 2022లో 86.5 లక్షలు కాగా, 2023లో 86.6 లక్షలుగా ఉంది. కొవిడ్-19 కారణంగా 2025 మే 5 నాటికి మొత్తం 5,33,665 మంది మరణించినట్లు నివేదిక తెలిపింది. దేశంలో ఒడిశా, మిజోరం, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఏపీలో అత్యధిక జననాలు నమోద య్యాయి.
- భారత్‌కు చెందిన షెర్రీ సింగ్ మిసెస్ యూనివర్స్ 2025 కిరీటాన్ని దక్కించుకున్నారు.
- 2025 సంవత్సరానికి గాను కేంబ్రిడ్జ్ నిఘంటువు ఈ



ఏడాది పదంగా 'పారాసోషియల్' నిలిచింది.
- బీహార్ సీఎంగా నితీశ్ కుమార్ పదోసారి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, పలు ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరయ్యారు.
- రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన పెండింగ్ బిల్లుల ఆమోదానికి సంబంధించిన అంశంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించడం తగదని సుప్రీంకోర్టు వెల్లడించింది.
- భారతీయులకు వీసా-ఫ్రీ ఎంట్రీని రద్దు చేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది.
- స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని మహారాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.
- అసోం రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ చేపట్టాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది.
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) 2028లో చేపట్టబోతున్న చంద్రయాన్-4 మిషన్‌కు కేంద్రం ఆమోదం తెలిపింది.
- ప్రపంచంలో అత్యధిక జన సాంద్రత గల 50 నగరాల్లో 12 నగరాలు మన దేశంలోనే ఉన్నాయి.




ఒక చదరపు కిలోమీటరుకు దాదాపు 30,000 జనాభాతో ఈ జాబితాలో ముంబై అగ్రస్థానంలో నిలిచింది. చదరపు కి.మీ.కి 20,000 మందికిపైగా జనాభాతో ముంబై, సూరత్, అహ్మదాబాద్, బెంగళూరు టాప్ టెన్‌లో నిలిచాయి.
- గోవాలో 56వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవం (ఐఎఫ్ఎఫ్ఐ) నిర్వహించారు.
- 2019-2020లో పార్లమెంట్ ఆమోదించిన నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను తక్షణమే అమల్లోకి తీసుకొస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది.
- హైదరాబాద్ రావిర్యాలలోని స్కైరూట్ ఏరోస్పేస్ ఇన్ఫినిటీ క్యాంపస్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. తొలి ప్రైవేటు కమర్షియల్ రాకెట్ విక్రమ్-1ను ఆవిష్కరించారు. స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్ దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ సంస్థ.
- శత్రు దేశాల జలాంతర్గాములను సైలెంట్‌గా వెంటాడే యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ మాహె' నౌకాదళంలో చేరింది.
- భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన చేత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమా ణం చేయించారు.
- బాలీవుడ్ ఫిల్మ్ స్టార్ ధర్మేంద్ర కన్నుమూశారు.
- సొంతగడ్డపై భారత్ దక్షిణాఫ్రికా చేతిలో క్రికెట్ టెస్టు సిరీస్‌ను 2-0 తేడాతో కోల్పోయింది.
- అంధుల టీ20 క్రికెట్ ప్రపంచకప్‌లో భారత్ అమ్మాయిలు టైటిల్ సాధించారు.
- ఢాకా వేదికగా జరిగిన మహిళల కబడ్డీ వరల్డ్‌కప్‌లో భారత్ విజయం సాధించింది.
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన 60వ అఖిల భారత డీజీపీలు/ఐజీపీల సమావేశం రాయ్‌పూర్‌లో జరిగింది.
- ఒకప్పుడు అత్యంత సుసంపన్నమైన సింధూ లోయ నాగరికత కరువులతోనే అంతరించిపోయిందని ఐఐటీ గాంధీనగర్‌కు ప్రొఫెసర్లు పేర్కొన్నారు.
- కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కోల్‌కతాలోని రాజ్‌భవన్ పేరును లోక్ భవన్‌గా పశ్చిమ బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద బోస్ మార్చారు.
- బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) విడుదల చేసిన సీస్మిక్ జోనేషన్ మ్యాప్‌లో హిమాలయ పర్వతాలు అత్యధిక భూకంప ముప్పు పరిధిలో ఉన్నాయి.
- ఒడిశా మాజీ చీఫ్ జస్టిస్ ఎస్ మురళీధర్ ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదంలో మానవ హక్కుల ఉల్లంఘనలపై ఏర్పాటు చేసిన ఇజ్రాయెల్-పాలస్తీనా కమిషన్ చీఫ్‌గా ఎన్నికయ్యారు.
- ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రాముడి విగ్రహాన్ని (77అడుగుల) గోవాలోని శ్రీ సంస్థాన్ గోకర్ణ జీవోత్తమ్ మఠంలో ప్రారంభించారు. గుజరాత్‌లో సర్దార్ పటేల్ ఏకతా స్టాచ్యూ తయారు చేసిన ప్రముఖ శిల్పకారుడు రామ్ సుతార్ దీన్ని రూపొందించారు.
- అయోధ్యలోని బాబ్రీ మసీదు తరహాలో కొత్త మసీదును నిర్మించేందుకు పశ్చిమ బెంగాల్‌లోని ముర్షీదాబాద్‌లో శంకుస్థాపన చేశారు.
- భారత్‌పై అమెరికా ప్రతీకార సుంకాలు, ఆంక్షలు విధించిన నేపథ్యంలో భారత్, రష్యా తమ ఆర్థిక, వాణిజ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకునేందుకు ఓ పంచవర్ష ప్రణాళికకు ఆమోదం తెలిపాయి. ఇదే సందర్భంలో చర్చల ద్వారా ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముగింపు పలకాలని రష్యా అధ్యక్షుడు పుతిన్‌కి ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు.
- రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఢిల్లీలోని రాజ్‌ఘాట్ ను సందర్శించారు.
- భారతసైన్యం చేపట్టిన దీర్ఘశ్రేణి 'బ్రహ్మోస్' క్షిపణి పరీక్ష విజయవంతమైంది.
- రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు రష్యన్ భాషలో తర్జుమా చేసిన భగవద్గీత గ్రంథాన్ని ప్రధాని మోదీ బహూకరించారు.
- దేశంలో గత ఏడాది రోడ్డు ప్రమాదాల్లో 1.77 లక్షల మందికి పైగా మరణించారు.
- ఐదేళ్ల లోపు పిల్లల మరణాల్లో భారత్ రెండో స్థానంలో ఉంది.
- రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తుండటంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న విమర్శలను రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తిప్పికొట్టారు.
- రాశీ జైన్, యోగేశ్ వాడదేకర్.. కొత్త పాలపుంతను కనుగొన్నారు. దానికి అలకనంద అని పేరు పెట్టారు. నాసాకు చెందిన జేమ్స్ వెబ్ టెలిస్కోప్ ద్వారా ఆ నక్షత్రమండలాన్ని గుర్తించారు.
- యుద్ధ విమానాల నుంచి పైలట్ సురక్షితంగా తప్పించుకునే ఎస్కేప్ వ్యవస్థకు సంబంధించి 'హై-స్పీడ్ రాకెట్ స్లెడ్' పరీక్షను డీఆర్‌డీవో విజయవంతంగా నిర్వహించింది.
- ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంవో) పేరు సేవా తీర్థ్‌గా మారనుంది. పౌరుల ముంగిటకు పాలన నినాదానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు
- అణ్వాయుధ సామర్థ్యం కలిగిన బాలిస్టిక్ జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిదమన్ త్వరలో జలప్రవేశం చేయనున్నట్లు నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ పేర్కొన్నారు
- అర్జెంటీనా ఫుట్బాల్ స్టార్ ప్లేయర్ లియోనల్ మెస్సి గోట్ ఇండియా టూర్‌లో భాగంగా భారత్ వచ్చారు. కోల్కతా సాల్ట్ లేక్ స్టేడియంలో ఏర్పాటు చేసిన 70 అడుగుల ఎత్తైన తన విగ్రహాన్ని మెస్సి ప్రారంభించారు. కోల్కతాతో పాటు హైదరాబాద్, ముంబై, ఢిల్లీల్లోనూ మెస్సి పర్యటించాడు. మెస్సీ కార్యక్రమం 15 నిమిషాల్లోపే ముగియడంతో ఆగ్రహించిన అభిమానులు సాల్ట్‌లేక్ స్టేడియంలో విధ్వంసం సృష్టించారు. నిర్వహణ లోపం కారణంగా ఉద్రిక్తతలకు దారితీసిన ఈ ఘటనపై సీఎం మమతా బెనర్జీ ఎక్స్ వేదికగా బహిరంగ క్షమాపణలు చెప్పారు.
- కేంద్ర మాజీ మంత్రి, పంజాబ్ మాజీ గవర్నర్ శివ్రాజ్ పాటిల్ కన్ను మూశారు.
- టైప్ 2 డయాబెటిస్, స్థూలకాయాన్ని తగ్గించే ఓజెంపిక్ డ్రగ్‌ను డానిష్ ఫార్మా సంస్థ నోవో నోర్డిస్క్ భారత్లో అందుబాటులోకి తెచ్చింది
- మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకానికి 'పూజ్య బాపు రోజ్‌గార్ యోజన' గా పేరు మార్చారు. పనిదినాలను 100 రోజుల నుంచి 120 రోజులకు పెంచారు. ఈ పథకం కింద ఒకరోజు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి పెంచారు.
- దేశవ్యాప్తంగా జనగ ణకు కేంద్రం రూ.11, 718 కోట్లు కేటాయిం చింది. 2027 ఫిబ్ర వరిలో రెండు విడత లుగా జనగణన మొదలు కానుంది.
- బీమా రంగంలో వంద శాతం విదేశీ పెట్టుబడులకు కేంద్రంఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఇది 74శాతం
- భారత దేశపు తొలి మానవ సహిత సముద్ర గర్భ పరిశోధక వాహనం (సబ్మెర్సిబుల్) మత్స్య 6000ను



ఆవిష్కరించారు.
- మారుతున్న యుద్ధ పరిస్థితులలో భారత ఆర్మీలో 'రుద్ర'అనే శక్తిమంతమైన దళం ఏర్పాటైంది. ఇందులో పదాతి దళం, యుద్ధ వాహనాలు, సాయుధ యూనిట్లు, డ్రోన్లు, ఫిరంగి దళం, ప్రత్యేక శిక్షణ పొందిన సైనికులు. విభిన్న రకమైన దళాలు ఉంటాయి.
- భారతీయ సైనికుల కుటుంబాలకు న్యాయ వివాదాల్లో సాయం కోసం కేంద్రం కొత్తగా 'సల్సా వీర్ పరివార్ సహాయతా యోజన'ను తీసుకువచ్చింది

# జాతీయం
రౌండప్ 2025

- దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు మ్యాచ్ల హాకీ టెస్టు సిరీస్‌ను భారత జట్టు 2-0తో గెలుచుకుంది.
- దేశీయంగా తయారైన తొలి హైడ్రోజన్తో నడిచే ఓడ వారణాసిలో జలప్రవేశం చేసింది.
- ఇథనాల్ కలిసిన పెట్రోల్ రైతులకు లాభదాయక మని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు.
- దీపావళికి యునెస్కో గుర్తింపు లభించింది.
- మహారాష్ట్ర బోరాటే ప్రాంతానికి చెందిన మూడు అడుగుల బర్రె (పేరు రాధ) గిన్నిస్ వరల్డ్ రికార్డ్లో చోటుదక్కించుకుంది.
- బ్యాంకుల్లో ఎవరూ క్లెయిమ్ చేసుకోని సుమారు రూ.190 కోట్ల డిపాజిట్లను వాటి అసలు డిపాజి ట్దారులకు అప్పగించడానికి కేంద్ర ప్రభుత్వం 'యువర్ క్యాపిటల్, యువర్ రైట్' పేరిట ఓ దేశవ్యాప్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో, నాసా కలిసి ప్రయోగించిన నైసార్ ఉపగ్రహాన్ని జీఎస్ఎల్ వీ-ఎఫ్16 వాహక నౌక నింగిలోకి మోసుకెళ్లింది. ఇప్పటివరకు ప్రపంచ దేశాలు ప్రయోగించిన వాటిలో ఇదే అత్యంత ఖరీదైన ఉపగ్రహం.
- వ్యోమగాములను అంతరిక్షంలోకి తీసుకెళ్లే లక్ష్యంతో ఇస్రో చేపట్టిన ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్లో భాగంగా ఈ ఏడాది డిసెంబరులో ముందుగా 'వ్యోమమిత్ర' అనే రోబోను అంతరిక్షంలోకి పంపుతామని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ తెలిపారు.
- సంప్రదాయ వార్‌హెడ్‌లను మోసుకెళ్లే సామర్థ్యం కలి గిన స్వల్పశ్రేణి మిస్సైల్ ప్రళయ్ క్షిపణి పరీక్షలను ఒడిసా తీరంలోని ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపంలో విజయవంతంగా నిర్వహించారు. ఉపరితలం నుంచి ఉపరితలంపై ఉన్న లక్ష్యాలను ఛేదించగల ఈ క్షిపణి 500 నుంచి 1000 కిలోల వార్‌హెడ్‌లను మోసుకెళ్లగలదు. 150- 500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు.
- అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ ప్లేయర్ లియోనల్ మెస్సి గుజరాత్‌లోని జామ్‌నగర్‌ను సందర్శించారు. ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ స్థాపిం చిన వన్యప్రాణుల సంరక్షణ, పునరావాసం, పరి రక్షణ కేంద్రం అయిన వంతారా ను సందర్శించారు.
- గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగించి వీబీ-జీ రామ్ జీ బిల్లును ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టడంపై విపక్ష సభ్యులు ఆందోళన వ్యక్తంచేశారు.
- రాజ్‌కుమార్ గోయల్ భారత ప్రధాన సమాచార కమిషనర్ (సీఐసీ)గా ప్రమాణ స్వీకారం చేశారు.
- ఇండియన్ మిలిటరీ అకాడమీ (ఐఎంఏ) నుంచి తొలి మహిళా అధికారిగా సాయ్ జాదవ్ (23) రికార్డ్ సృష్టించారు.
- అస్సాం రాజధాని గువా హటిలోని లోకప్రియ గోపీనాథ్ బార్డోలోయ్ అంతర్జాతీయ విమానా శ్రయంలో కొత్త టెర్మినల్ భవనాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు.
- భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బీహార్ మంత్రి నితిన్ నబిన్‌ను నియమించారు.
- కేరళలో ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సమీక్ష(సర్)లో భాగంగా ఎన్యూమరేషన్ దశలోనే 24 లక్షలకు పైగా ఓటర్ల ఆచూకీ తెలియరాలేదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పేర్కొన్నారు.
- దుబాయ్ వేదికగా జరిగిన రోల్ బాల్ వరల్డ్‌కప్‌లో భారత పురుషుల, మహిళల జట్లు టైటిల్ సాధించాయి.
- ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డును భారత మహిళల జట్టు ఓపెనర్ షెఫాలీ వర్మ దక్కించుకుంది.
- స్పాష్ వరల్డ్ కప్‌లో భారత జట్టు టైటిల్ కైవసం చేసుకుంది.
- భారత శిల్ప కళా రంగానికే వన్నెతెచ్చిన దిగ్గజ శిల్పి, పద్మభూషణ్ రామ్ వంజీ సుతార్ (100) కన్నుమూశారు.
- ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం తీసుకొచ్చిన 'వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్, అజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు-2025('వీబీ-జీ రామ్ జీ') కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు.
- ఛండీగఢ్ భారతదేశంలో మొదటి మురికివాడ రహిత నగరంగా నిలిచింది.
- భారతదేశపు మొట్టమొదటి మెంటల్ హెల్త్ అంబాసిడర్‌గా దీపికా పదుకొనేనియమితులయ్యారు
- శుభాంశు శుక్లా వికసిత్ భారత్ బిల్డథాన్ - 2025 రాయబారిగా నియమితులయ్యారు.
- ఉద్యోగినులకు నెలసరి సెలవు తప్పనిసరి చేసిన తొలి రాష్ట్రం కర్ణాటక

## బడ్జెట్ సమగ్ర స్వరూపం
(రూ.కోట్లలో)

| | 2023-2024 | 2024-2025 | | 2025-2026 |
|---|---|---|---|---|
| | వాస్తవ గణాంకాలు | బడ్జెట్ అంచనాలు | సవరించిన అంచనాలు | బడ్జెట్ అంచనాలు |
| 1. రెవెన్యూ వసూళ్లు | 27,29,036 | 31,29,200 | 30,87,960 | 34,20,409 |
| 2. పన్ను ఆదాయం | 23,27,251 | 25,83,499 | 25,56,960 | 28,37,409 |
| 3. పన్నేతర ఆదాయం | 4,01,785 | 5,45,701 | 5,31,000 | 5,83,000 |
| 4. మూలధన వసూళ్లు | 17,14,411 | 16,91,312 | 16,28,527 | 16,44,936 |
| 5. రుణాల తిరిగి వసూళ్లు | 26,646 | 28,000 | 26,000 | 29,000 |
| 6. ఇతర మూలధన వసూళ్లు | 33,122 | 50,000 | 33,000 | 47,000 |
| 7. అప్పులు, ఇతర వసూళ్లు | 16,54,643 | 16,13,312 | 15,69,527 | 15,68,936 |
| 8. మొత్తం వసూళ్లు | 44,43,447 | 48,20,512 | 47,16,487 | 50,65,345 |
| 9. మొత్తం వ్యయం | 44,43,447 | 48,20,512 | 47,16,487 | 50,65,345 |
| 10. రెవెన్యూ ఖాతా | 34,94,252 | 37,09,401 | 36,98,058 | 39,44,255 |
| 11. వడ్డీ చెల్లింపులు | 10,63,872 | 11,62,940 | 11,37,940 | 12,76,338 |
| 12. మూలధన ఆస్తుల కోసం కేటాయించిన గ్రాంట్లు | 3,03,916 | 3,90,778 | 2,99,891 | 4,27,192 |
| 13. మూలధన ఖాతా | 9,49,195 | 11,11,111 | 10,18,429 | 11,21,090 |
| 14. రెవెన్యూ లోటు (10-1) | 7,65,216 (2.6%) | 5,80,201 (1.8%) | 6,10,098 (1.9%) | 5,23,846 (1.5%) |
| 15. ప్రభావిత రెవెన్యూ లోటు (14-12) | 4,61,300 (1.6%) | 1,89,423 (0.6%) | 3,10,207 (1.0%) | 96,654 (0.3%) |
| 16. ద్రవ్య లోటు9-(1+5+6) | 16,54,643 (5.6%) | 16,13,312 (4.9%) | 15,69,527 (4.8%) | 15,68,936 (4.4%) |
| 17. ప్రాథమిక లోటు (16-11) | 5,90,771 (2%) | 4,50,372 (1.4%) | 4,31,587 (1.3%) | 2,92,598 (0.8%) |

- మోడీస్ మిషన్ పుస్తక రచయిత బర్జిస్ దేశాయ్
- ఇటీవల వార్తల్లో నిలిచిన రక్షం-చిట్కుల్ వన్యప్రాణి అభయారణ్యం హిమాచల్ ప్రదేశ్ లో ఉంది
- 400 సంవత్సరాల పురాతన హరప్పా కారవాన్ సైర్ (హరప్పా సైట్) ను పురావస్తు శాస్త్రవేత్తలు ఇటీవల గుజరాత్‌లో గుర్తించారు.
- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ 2025 జనవరి 31న లోక్‌సభలో 2024 - 25 సంవత్సరా నికి సంబంధించిన ఆర్థిక సర్వే ని ప్రవేశపెట్టారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో దేశ ఆర్థిక వృద్ధి రేటు 6.3% -6.8% మధ్య ఉంటుంది.
- రెండురోజుల భారత పర్యటన (23వ వార్షిక శిఖరాగ్ర సదస్సు) కోసం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఢిల్లీకి చేరుకున్నారు. రక్షణ, వాణిజ్యం, ఆర్థిక, పర్యావరణాలకు సంబంధించి అనేక ఒప్పందాలు కుదిరాయి.
  - భారత్‌పై అమెరికా ప్రతీకార సుంకాలు, ఆంక్షలు విధించిన నేపథ్యంలో భారత్, రష్యా తమ ఆర్థిక, వాణిజ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకునేందుకు ఓ పంచవర్ష ప్రణాళికకు ఆమోదం తెలిపాయి.
  - 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యం పదివేల కోట్ల డాలర్ల స్థాయికి తీసుకు వెళ్తారు.
  - చర్చల ద్వారా ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముగింపు పలకాలని రష్యా అధ్యక్షుడు పుతిన్‌కి ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు.
- భారత సంతతికి చెందిన అమెరికన్ గాయని వ్యాపారవేత్త, "చంద్రిక టాండన్ గ్రామీ అవార్డు గెలుపొందారు.
- దేశంలో గుర్తించిన తొలి రాం సార్ సైట్ చిల్కా సరస్సు (ఒడిశా) అత్యధిక రాంసార్ సైట్లు కలిగిన రాష్ట్రాలు: తమిళనాడు 20, ఉత్తరప్రదేశ్ 10
- దేశంలో అతిపెద్ద రాం సార్ సైట్ సుందర్బన్ మడ అడవులు( పశ్చిమబెంగా ల్),దేశంలో అతి చిన్న రాం సార్ సైట్ రేణుకవెట్ల్యాండ్( హిమాచల్ ప్రదేశ్)
- యునెస్కో ప్రకటించే సృజనాత్మక నగరాల జాబితాలో భారతీయ 9వ నగరంగా లక్నో చేర్చారు. 'గ్యాస్ట్రోనమి విభాగం'లో, తెలంగాణ రాజధాని హైదరాబాదు ఈ జాబితాలో ఉంది.
- విజయనగర కాలంనాటి 103పంచ్ మార్క్ బంగారు నాణేలు ఏ తమిళనాడు రాష్ట్రంలో కనుగొన్నారు.
- ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్ 2025 విజేతగా భారత్ నిలిచింది. భారత మహిళల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. ముంబైలో జరిగిన వరల్డ్ కప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను ఓడించి తొలిసారిగా విశ్వ విజేతలుగా నిలిచింది. ఫైనల్లో దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.
- అనశ్వర్ పేరుతో 14వ బౌద్ధ గురువు దలైలామా జీవితంపై పుస్తకాన్ని కేంద్ర మాజీ మంత్రి కరణ్ సింగ్ నవంబరు ఆవిష్కరించారు. పుస్తక రచయిత అరవింద్ యాదవ్
- హరియాణా మహిళా కమిషన్ బ్రాండ్ అంబాసిడర్‌గా షఫాలీ వర్మ నియమితులయ్యారు.
- బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా ఏర్పడిన తుఫానుకు యుఎఇ సెన్యార్ పేరు పెట్టింది. సెన్యార్ అనగా అరబిక్‌లో సింహం అని అర్థం
- 2025 నవంబరులో విడుదలైన ఇండియా స్కిల్స్ రికార్డు ప్రకారం 2026లో భారతదేశం యొక్క మొత్తం ఉపాధి సామర్థ్యం శాతం 56.35%
- హోయా దవోడియెన్సిస్ అనే కొత్త పుష్పించే మొక్క జాతిని ఇటీవల అరుణాచల్‌ప్రదేశ్ లో గుర్తించారు.
- హింస, వేధింపులకు గురవుతున్న మహిళలకు సాయం చేసేందుకు కేంద్ర మహిళా కమిషన్ 14490 ఫోన్ నెంబర్ని ప్రారంభించింది.
- భారతప్రభుత్వం 29 కార్మిక చట్టాలను ఏకీకృతం చేస్తూ 4 ప్రధాన కార్మిక కోడ్‌లను 21 నవంబరు 2025 నుండి అమలు చేస్తుంది. అవి వేతన కోడ్ 2019, పారిశ్రామిక సంబంధాల కోడ్ 2020, సామాజిక భద్రత కోడ్ 2020, వృత్తి భద్రత ఆరోగ్యం & పని పరిస్థితుల కోడ్
- భారతదేశపు మొట్టమొదటి స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేయబడిన మల్టీ మోడల్ ఎఐ ఆధారిత లార్జ్ లాంగ్వేజ్ మోడల్ భారత్‌జెన్
- బహుభార్యత్వం నిషేధ బిల్లు 2025 ఆమోదించిన తొలి ఈశాన్య రాష్ట్రం అస్సాం
- భారత్‌లో యాపిల్ తన 5వ రిటైల్ స్టోర్‌ను నోయిడా లో ప్రారంభించింది. ఇప్పటికే ఢిల్లీ, ముంబై, బెంగ ళూరు, పూణెలో రిటైల్ స్టోర్ల ను యాపిల్ తెరిచింది.
- ఆర్థిక ఆవిష్కరణలపై రూపొందిన 'ఫోర్బ్స్ అండర్-30' జాబితాలో భారత సంతతికి చెందిన అర్విన్ గుప్తాకు స్థానం దక్కింది.
- బాలీవుడ్ సూపర్‌స్టార్ షారూక్‌ఖాన్ ను ఈ ఏడాది అత్యంతస్టైలిష్ వ్యక్తుల్లో ఒకరిగా 'న్యూయార్క్ టైమ్స్' పేర్కొన్నది.
- ప్రపంచంలో ఇంతకుముందెన్నడూ లేని ప్రత్యేక బ్లడ్ గ్రూప్‌ను కర్ణాటకకు చెందిన ఓ మహిళలో గుర్తించారు. ఈ గ్రూప్‌నకు శాస్త్రవేత్తలు సీఆర్ఐబీ (క్రిబ్) అని నామకరణం చేశారు.
- కేరళ మాజీ సీఎం, సీపీఎం సీనియర్ నేత వీఎస్ అచ్యుతానందన్(101) కన్నుమూశారు.

## 71వ జాతీయ చలనచిత్ర పురస్కారాలు

2023 సంవత్సరానికి గాను 71వ జాతీయ చలన చిత్ర పురస్కారాల విజేతల వివరాలను ప్రకటించారు. జాతీయ ఉత్తమ చలన చిత్రంగా **12th ఫెయిల్** చిత్రా నికి అవార్డ్ దక్కింది. జాతీయ ఉత్తమ నటుడి అవార్డ్ ఈ సారి ఇద్దరు నటులకి దక్కింది. షారూఖ్ ఖాన్ (జవాన్), విక్రాంత్ మస్సే(12th ఫెయిల్) ఎంపికయ్యారు. ఉత్తమ నటిగా మిస్సెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే ( హిందీ)లో రాణీ ముఖర్జీకి అవార్డ్ లభించింది. ఉత్తమ దర్శకత్వం లో ది కేరళ స్టోరీ (హిందీ)కు సుదీప్తో సేన్‌కు లభించింది.

**తెలుగు సినిమాకు 7 అవార్డులు**


71వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో తెలుగు సినిమాలకు 7 అవార్డులు లభించాయి. ఉత్తమ తెలుగు చిత్రంగా బాలకృష్ణ నటించిన "భగవంత్ కేసరి" కి అవార్డు దక్కగా, హను-మాన్ మూవీకి బెస్ట్ స్టంట్ కోరియోగ్రఫీ నేషనల్ అవార్డు దక్కింది. చిత్రానికి బెస్ట్ యాక్షన్ డైరెక్టర్స్ గా నందు, పృథ్వీ పని చేశారు. ఇక బలగం సినిమాలోని "ఊరు పల్లెటూరు" పాటకు నేషనల్ అవార్డు దక్కింది. ఈ గీత రచయిత కాసర్ల శ్యామ్ అవార్డ్ అందుకోనున్నారు. ఉత్తమ్ స్క్రీన్ ప్లే బేబీ (సాయి రాజేష్ నీలం), బెస్ట్ మేల్ ప్లే బ్యాక్ సింగర్-బేబీ (పివి ఎన్ఎస్ రోహిత్), బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్ గా సుకృతి వేణి (సుకుమార్ కుమార్తె) - గాంధీ తాత చెట్టు, ఉత్తమ చిత్రం యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్ గేమింగ్ కామిక్ - హనుమాన్‌లకు లభించాయి.






- ప్రపంచ తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ నోవాటెల్‌లో ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభ మయ్యాయి.
- ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు దేశంలోనే ధనిక ముఖ్యమంత్రి అని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్(ఏడీఆర్) పేర్కొన్నది.
- తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ సంకలనం చేసిన 'అందరికీ అమ్మ' పుస్తకాన్ని కేసీఆర్ ఆవిష్కరించారు.
- సాంధ్యశ్రీగా తెలుగు కవితాలోకానికి సుపరిచితు లైన ప్రముఖ కవి పుచ్చా లక్ష్మీనరసింహ శాస్త్రి (73) మరణించారు.
- తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పండించిన 1010, 1064 రకం బియ్యాన్ని లక్ష టన్నులు ఫిలిప్పీన్స్‌కు ఎగుమతి చేయడానికి రాష్ట్ర సర్కారు ఒప్పందం చేసుకుంది.
- ప్రజలకు త్వరితగతిన మొబైల్ ద్వారా సేవలు అందిం చేందుకు ఉద్దేశించిన ఈ గవర్నెన్స్ వాట్సాప్ సేవ లను ఏపీ ప్రభుత్వం ప్రారంభించింది. ఈ సేవల కోసం ప్రభుత్వం అధికారికంగా వాట్సాప్ నంబరును 91 95523 00009 ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు పేర్కొంది.
- విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.
- తెలంగాణలో అతిపెద్ద ఆలయంగా ప్రసిద్ధి చెందిన యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వర్ణ విమాన గోపురాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరిం చారు. యాదగురిగుట్ట స్వర్ణ విమాన గోపురం ఎత్తు 50.5 అడుగులు, గోపురం వైశాల్యం 10,759 చదరపు అడుగులు. (తిరుమల గోపురం 33 అడుగులు) .






- అక్టోబరు 2025లో విశాఖపట్నం ఓడరేవులో భారతదేశపు మొట్టమొదటి వెరీ లార్జ్ గ్యాస్ క్యారియర్ శివాలిక్‌ను ప్రవేశపెట్టారు.
- ప్రముఖ రచయిత్రి తుర్లపాటి రాజేశ్వరికి కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కారం లభిం చింది. ప్రముఖ ఒడియా రచయిత, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత గోపీనాథ్ మహంతి రచించిన 'దాడీ బుధా' అనే నవలను 'ఈతచెట్టు దేవుడు' పేరిట తెలుగులోకి అనువదించినందుకు తుర్లపాటికి ఈ పురస్కారం లభించింది.
- ప్రముఖ తెలుగు రచయిత పెనుగొండ లక్ష్మీ నారా యణ దీపిక అభ్యుదయ వ్యాస సంపుటికి గాను కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందు కున్నారు.
- రంజీ టోర్నీలో విదర్భ విజేతగా నిలిచింది
- గుంటూరులో బర్డ్‌ఫ్లూ రీజనల్ సర్వైలెన్స్ సెంటర్ ఏర్పాటు చేశారు.
- ప్రముఖ రంగస్థల కళాకారుడు, బోలెం రామా రావుకు జాతీయ బంగారు నంది అవార్డు - 2025 లభించింది.
- ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యా లయం ఐదు ఉత్తమ మొక్క జొన్న హై బ్రిడ్ రకాలను విడుదల చేసింది. భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) ఆధ్వర్యంలో తమిళనాడులోని కోయంబత్తూరులో నిర్వహించిన అఖిల భారత మొక్క జొన్న పరిశోధన సమన్వయ సమావేశంలో దక్కన్ హైబ్రిడ్ మక్కా 144, డీహెచ్‌ఎం 182, డీహెచ్‌ఎం 193, డీహెచ్‌ఎం 206, డీహెచ్‌ఎం 218 రకాలను విడుదల చేసింది. డీహెచ్‌ఎం 144 (తెలంగాణ మక్కా-6) రకంలో అధిక పిండి పదార్థాలు ఉండటం వల్ల ఇథనాల్ ఉత్పత్తికి అనుకూలంగా ఉంటుంది. డీహెచ్‌ఎం 206 (తెలంగాణ మక్కా-3) మెట్ట సాగుకు అనుకూలం, ఎండు తెగులును సమర్థవంతంగా తట్టుకుంటుంది.
- ఎకనామిక్ సర్వే ఆఫ్ ఇండియా (2024-25) ప్రకారం తెలంగాణలోని రంగారెడ్డి (దీని తలసరి రూ. 11.46 లక్షలు) జిల్లా దేశంలోనే అత్యంత ధనిక జిల్లాగా నిలిచింది.
- కోటికిపైగా మొక్కలు నాటి వనజీవిగా పేరొందిన దరిపల్లి రామయ్య (79) కన్నుమూశారు. తెలంగాణ ప్రభుత్వం ఆరో తరగతి సాంఘికశాస్త్రంలో వనజీవి గురించి పాఠ్యాంశం పొందుపరిచింది
- తమిళనాడులోని ప్రసిద్ధ కంచి కామకోటి పీఠం 71వ పీఠాధిపతిగా రుగ్వేద పండితుడు గణేశశర్మ ఎంపిక య్యారు. ఈయన ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు.
- ఏపీలోని విజయవాడ సమీపంలోని కేతనకొండ ప్రాంతంలో కొత్తగా సైనిక్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నారు.
- షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వ్యక్తులు క్రైస్తవ మతంలోకి మారిన రోజునే వారి ఎస్సీ హోదా రద్దవుతుందని, అలాంటి వారికి ఎస్సీ, ఎస్టీ చట్టం కింద లభించే హక్కులు ఉండబోవని ఏపీ హైకోర్టు కీలక తీర్పునిచ్చింది.
- తిప్పర్తి మండలం రామలింగాలగూడెం దేవుని గుట్టపై రాతి యుగపు చిత్రకళ ఆనవాళ్లు ఉన్నాయని కనుగొన్నారు.
- తెలంగాణలో జననాల్లో ఆడ శిశువుల సంఖ్య తగ్గు తోంది. 2019లో ప్రతి వెయ్యి మంది మగ శిశు వులకు 953 మంది ఆడ శిశువులు పుడితే 2021లో ఆడ శిశువుల సంఖ్య 922కు పడిపోయింది.
- ఏపీలో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా రైస్ కార్డు సేవలు, 8 రకాల సివిల్ సప్లయిస్ సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చాయి.
- కాళేశ్వరంలో సరస్వతీ పుష్కరాలు మే 26 సోమవారంతో ముగిశాయి.
- ప్రముఖ కళాకారుడు గద్దర్ పేరుతో తెలుగు సినిమా అవార్డులు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రముఖ నటి జయసుధ నేతృత్వంలో జూరి అవార్డుల వివరాలను ప్రకటించింది.

  గద్దర్ అవార్డులు ...
  ఉత్తమ చిత్రం - కల్కి
  ఉత్తమ రెండో చిత్రం - పొట్టేల్
  ఉత్తమ మూడో చిత్రం - లక్కీభాస్కర్
  ఉత్తమ నటుడు - అల్లు అర్జున్ (పుష్ప-2)
  ఉత్తమ నటి - నివేదా థామస్ (35 చిన్న కథకాదు)
  ఉత్తమ డైరెక్టర్ - నాగ్ అశ్విన్ (కల్కి)
  2024 ఉత్తమ బాలల చిత్రం - 35 చిన్న కథకాదు
- ప్రఖ్యాత హిప్నాటిస్ట్, సైకాలజిస్ట్, వ్యక్తిత్వవికాస నిపుణులు డాక్టర్ పట్టాభి రామ్ (75) గుండెపోటుతో మృతి చెందారు.
- ఏపీ బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- తెలుగు అమ్మాయి దంగేటి జాహ్నవి 2029లో అంత రిక్షంలోకి వెళ్లేందుకు వ్యోమగామిగా ఎంపికయ్యారు.
- క్రీస్తుపూర్వం శిలాయుగం నాటి సమాధులను కర్నూలు జిల్లాలో కోసిగి మండలం తిమ్మప్ప కొండపై గుర్తించారు. క్రీస్తు పూర్వం 600 నుంచి 1000 సంవత్సరాలకు చెందినఈ సమాధులు పురావస్తు పరంగా అత్యంత ప్రాధాన్యత కలిగినవవి
- ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జ్యోతిష్య మేళా నిర్వహించారు.
- తెలుగుదేశం పార్టీ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు గోవా గవర్నర్‌గా నియమితులయ్యారు.
- స్వచ్ఛ సర్వేక్షణ్-2024లో 10 లక్షలకుపైగా జనాభా గల నగరాల కేటగిరీలో హైదరాబాద్ జాతీయ స్థాయిలో ఆరో ర్యాంకు సాధించింది.
- కాకతీయ సామ్రాజ్యాన్ని పాలించిన రుద్రమ దేవిని ప్రస్తావిస్తూ తమిళనాడులోని చిదంబరంలో గల నట రాజ ఆలయంలోఓ శిలాశాసనం వెలుగు చూసింది.
- 2023 సంవత్సరానికి సంబంధించిన 71వ జాతీయ చలన చిత్ర అవార్డులలో ఉత్తమ తెలుగు చిత్రంగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో నంద మూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరీ నిలిచింది. ఉత్తమ యాక్షన్ (స్టంట్ కొరియోగ్రఫీ)లో హన్‌మాన్ చిత్రం, ఉత్తమ గేయ రచయితగా కాసర్ల శ్యామ్ (బలగం) అవార్డును సొంతం చేసుకున్నారు.
- గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్‌తో ఏపీ ప్రభుత్వం విశాఖపట్నంలో హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుకు ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ప్రకారం విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు కోసం గూగుల్ కంపెనీ రూ.88,628 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఈ డేటా సెంటర్ ఆసియాలోనే గూగుల్ సంస్థకు అతి పెద్ద డేటా సెంటర్.
- ఇద్దరు పిల్లలకు మించి సంతానం ఉన్న వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులనే నిబంధనను ఎత్తివేయాలని తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది.
- 'నా ఆలోచనలు' పుస్తకాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవిష్కరించారు.
- ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య 100వ జన్మదినం జరుపుకున్నారు.
- ఆంధ్రప్రదేశ్‌లో అల్లూరి జిల్లాలోని మారేడుమిల్లిలో పోలీసులు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత హిడ్మా సహా ఆరుగురు నక్సలైట్లు మృతి చెందారు.
- వైజాగ్ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయడం లేదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది.
- ఇటీవల రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం భారతదేశంలో తెలంగాణ రాష్ట్రంలో యుపిఐ లావాదేవీల తలసరి వినియోగ తీవ్రత ఎక్కువగా ఉంది.
- షెడ్యూల్డు కులాలకు ఇస్తున్న రిజర్వేషన్లలోనూ క్రిమీలేయర్ విధానం ఉండాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ తెలిపారు.
- ప్రముఖ రచయిత్రి డాక్టర్ తెన్నేటి సుధాదేవి రామరాజు(73) కన్నుమూశారు.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా మార్కాపురం, మదనపల్లె, పోలవరం జిల్లాల ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం అంగీకారం తెలిపింది.
- మన దేశంలోనే మొట్టమొదటి 'యాంటీ డ్రోన్ పాట్రోల్ వెహికిల్ (ఏడీపీవీ)'ను హైదరాబాద్‌కు చెందిన ఇంద్రజాల్ డిఫెన్స్ సంస్థ ఆవిష్కరించింది.
- ప్రపంచంలో అత్యంత నివాస యోగ్యమైన టాప్-100 నగరాల్లో హైదరాబాద్ స్థానం సంపాదిం చింది. దేశం నుంచి బెంగళూరు 29, ఢిల్లీ 54వ స్థానంలో నిలవగా హైదరాబాద్ 82వ స్థానం సాధించింది.
- దేశంలోనే అతి పొడవైన 'స్కై గ్లాస్ బ్రిడ్జ్'ని విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ నిర్మించింది.






- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ 'అభినవ కృష్ణదేవరాయ' అనే ప్రత్యేక బిరుదును కర్ణాటకలోని ఉడిపి పీఠాధిపతినుంచీ అందుకున్నారు.
- జనవరి 19 నుంచి నిర్వహించే సౌతిండియా సైన్స్‌ఫెయిర్‌కు తెలంగాణ అతిథ్యం ఇవ్వనున్నది.
- ఏపీ ప్రభుత్వం ముస్తాబు పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్కూళ్లల్లో కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా విద్యార్థులందరికీ పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమాన్ని తొలుత పార్వతీపురం మన్యం జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్‌గా చేపట్టారు
- రాష్ట్ర ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను సంజీవని ప్రాజెక్టు ద్వారా రూపొందిస్తున్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.
- 2024-25లో 1.93 కోట్ల టన్నుల పండ్ల ఉత్పత్తితో దేశంలోనే ఏపీ ప్రథమ స్థానంలో నిలిచింది.
- చెన్నై వేదికగా జరుగుతున్న ఆల్‌ఇండియా ఇంటర్ యూనివర్సిటీ స్విమ్మింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ స్విమ్మర్ వ్రితి అగర్వాల్ పసిడి పతకం సాధించింది.
- కడప జిల్లా వినూత్న పథకాలు, ఇతర అభివృద్ధి పథకాలు వ్యూహాత్మక ప్రణాళికలో జాతీయ స్థాయిలో ఆకాంక్షిత జిల్లాల్లో ప్రథమ స్థానం సాధించింది.
- పొందూరు ఖాదీకి భౌగోళిక గుర్తింపు ప్రకటిస్తూ వాణిజ్య పరిశ్రమల శాఖ పరిధిలోని భౌగోళిక సూచి కల రిజిస్ట్రీ అధికారిక పత్రాన్ని జారీ చేసింది. ఇప్పటివరకు బాస్మతి బియ్యం, డార్జిలింగ్ తేయాకు, కాంచీపురం పట్టుచీరలు, పోచంపల్లి చీరలు, మైసూరు పట్టు, కొండపల్లి, నిర్మల్ బొమ్మలు, మైసూర్ శాండల్ సబ్బు వంటి కొన్ని ఉత్పత్తులకు మాత్రమే జీఐ ఉంది.
- ప్రపంచ బ్యాంకు ర్యాంప్ ప్రోగ్రాం లీగల్ కన్సల్టెంట్‌గా తెలంగాణకు చెందిన ఇంటర్నేషనల్ లాయర్ డాక్టర్ కరణం రాజేశ్ కుమార్ నియమితులయ్యారు.
- దక్షిణ భారతదేశంలోనూ, తెలంగాణాలోను మొదటి పూర్తి స్థాయి సౌరశక్తి గ్రామంగా కొండారెడ్డిపల్లి (నాగర్ కర్నూల్) గుర్తింపు పొందింది.
- ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, 2025-26కు గాను రూ. 3.22 లక్షల కోట్ల బడ్జెట్‌ను సమర్పించారు.
- 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన ఈ ఆంధ్రప్రదేశ్‌బడ్జెట్ లో రెవెన్యూ వ్యయం రూ.2,51, 162కోట్లు, మూలధన వ్యయం అంచనా రూ.40, 635కోట్లు, రెవెన్యూలోటు రూ.33,185కోట్లు, ద్రవ్యలోటు రూ.79,926 కోట్లుగా అంచనా వేశారు. ఇందులో వ్యవసాయానికి రూ.48 వేల కోట్లు కేటాయించారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన వారి వివరాలు
- అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టింది
  - ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్
- శాసనమండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టింది
  - మంత్రి కొల్లు రవీంద్ర
- అసెంబ్లీలో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టింది
  - మంత్రి అచ్చెన్నాయుడు
- శాసనమండలిలో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టింది - మంత్రి నారాయణ
- 2025-26 తెలంగాణ వార్షిక బడ్జెట్‌ను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసన సభలో ప్రవేశపెట్టారు. రూ.3,04,965 కోట్లతో ఈ బడ్జెట్‌ను ప్రతిపాదించారు. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా దీనిలో పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశ పెట్టిన పూర్తి స్థాయి బడ్జెట్ ఇది. శాసనమండలిలో ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు బడ్జెట్ ప్రవేశపెట్టారు.